# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త
ఆదివారం 06, జూలై 2025 16 పేజీలు




## సీతక్కపై వచ్చిన ప్రకటనలో పార్టీకి సంబంధం లేదు

పోలీసుల కు మావోయిస్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ లేఖ

16వ పేజీలో...

# నేడు తొలి ఏకాదశి



## ముస్తాబైన ఆలయాలు

ఖమ్మంకల్చరల్, ప్రభాతవార్త : ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోనున్నారు. ఆషాడమాసంలో పౌర్ణమి ముందు వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు. మోక్షాన్ని ప్రసాదించేదాన్ని ఏకాదశని పేర్కొంటారు.



హిందూ సాంప్రదాయంలో పరమ పవిత్ర తిథి. శ్రీ మహావిష్ణువు పాలసముద్రంలో శేషతల్పంపై శయనించే రోజు కాబట్టి ఈ రోజును శయన ఏకాదశి అని పురాణాలు చెబుతున్నాయి. ఖగోళవరంగా చూస్తే ఈ రోజు దాకా ఉత్తర దిశగా వాలి కనిపించే సూర్యుడు ఒకింత దక్షిణ దిశగా వాలినట్లు కనిపిస్తాడు. సూర్యుడు అంటే ప్రత్యక్ష నారా యణుడు, అందువల్ల కూడా మన పూర్వులు ఈ రోజును శయనైకాదశిగా వ్యవహరించి ఉండొచ్చని ఎండితుల అభిప్రాయం. సంవత్సంలో వచ్చే 24 ఏకాదశుల్లో మొదటిది అత్యంత శ్రేష్టమైనది.

16 లో..







2వ పేజీలో...

## రెండో విడత ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుపై.. ఫోకస్

ప్రతి నియోజకవర్గంలో రెండు పాఠశాలల ఏర్పాటుకు నిర్ణయం

పది, ఇంటర్ కు ఒకే బోర్డు ఏర్పాటుపై అధ్యయనం

ఆదేశించిన కేంద్ర ప్రభుత్వం

వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలకు చర్యలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్టపరిచేందుకు గాను ప్రత్యేక చర్యలు చేపట్టింది. పేద విద్యార్థుల సంక్షేమం దృశ్య ఇప్పటికే సాంఘిక సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటుతోపాటు ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాలలను, కళాశాలలను ఏర్పాటు చేసి విద్యార్థులకు రెసిడెన్షియల్ విద్యను కల్పిస్తుంది. లక్షలాదిమంది పేద విద్యార్థులు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేరి చదువుకొని ఉన్నతులుగా తీర్చిదిద్దబడుతున్నారు. సంక్షేమ గురుకుల పాఠశాలలతో పాటు కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ కూడా ఏర్పాటు చేసి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించి చదువులో రాణించేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూనే మరోవైపు



16 లో..

## నేషనల్ పార్క్‌లో ఎన్‌కౌంటర్

### మావోయిస్టు మృతి




## రెండో విడత ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభిస్తూ పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వము కృషి చేస్తుంది. ఈ నేపథ్యంలో మరో అడుగు ముందుకేసి నియోజకవర్గానికి రెండు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి విడతలో పలు నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభించేందుకుగాను నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రగతిలో ఉన్నాయి. ఈ క్రమంలోనే నియోజకవర్గానికి రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల మూడున విద్యాశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒక ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభించాలని నిర్ణయించారు. దీంతో పేద విద్యార్థులకు రెసిడెన్షియల్ విద్య మరింత చేరువ కానుంది. మొదటి విడతలో ప్రకటించిన పాఠశాలలకు సంబంధించి స్థలాల సేకరణ పూర్తి చేశారు. పాఠశాలల నిర్మాణానికి శంకుస్థాపనలు కూడా చేయడం జరిగింది. పనులు ప్రగతిలో ఉన్నాయి. ఇక రెండో విడత పాఠశాలలపై ప్రభుత్వము దృష్టి సారించి స్థలాలను సేకరించేందుకు సమీక్ష సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్ జిల్లా మినహాయిస్తే మిగిలిన 105 నియోజకవర్గాలలో ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం గతంలో ప్రకటించిన సంగతే తెలిసిందే. ప్రస్తుతము నియోజకవర్గానికి రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడంతో స్థలాల సేకరణ పనుల్లో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ప్రతి యంగ్ ఇండియా పాఠశాలలో భారీ జాతీయ జెండాను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అంతేకాకుండా పాఠశాలల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ప్రతివారం నిర్మాణ పనులకు సంబంధించి నివేదికలను సమర్పించాలని సూచించడంతో ఇక పనులు వేగవంతం కానున్నాయి. మొదటి విడత, రెండో విడతలో పాఠశాలల నిర్మాణానికి గాను టెండర్లను ఆహ్వానించి పనులు ముమ్మరం చేసే దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇక ఒక్కొక్క నియోజకవర్గంలో రెండు పాఠశాలల చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిర్మాణానికి నోచుకోనున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నాటికి వీటిని ప్రారంభించే దిశగా ప్రభుత్వము, అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆధునిక సాంకేతిక వసతులను విద్యార్థులకు కల్పించేలా పాఠశాలల భవనాలను నిర్మిస్తున్నారు. 20 నుంచి 25 ఎకరాల స్థలంలో ఈ పాఠశాలల నిర్మాణము మొదటి విడతలో కొనసాగుతుంది. రెండో విడతలో కూడా ఇదే విధానాన్ని కొనసాగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ లో ఉత్తీర్ణత శాతము తగ్గుతున్న నేపథ్యంలో పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము ఆదేశించింది. పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతము ఆశాజనకంగా ఉండగా ఇంటర్మీడియట్లో తగ్గడానికి కారణాలు ఏమిటని దీనిని అధిగమించేందుకు అధికారులు, లెక్చరర్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము ఆదేశించడంతో చర్యలు చేపట్టారు. విద్యార్థుల జీవితంలో ఇంటర్ దశ కీలకమైనది. ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇక చదువు విషయంలో వెనకబడేందుకు అవకాశం ఉండదు. ఈ నేపద్యంలోనే ఇంటర్మీడియట్లో విద్యార్థులంతా పుట్టిన అయ్యేలా అధికారులు, లెక్చరర్లు దృష్టి సారించాలని ఉన్నత విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెంపుతో పాటు హాజరు శాతము క్రమం తప్పకుండా ఉండేలా నూరు శాతము ఉత్తినేత సాధించాలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాగా 9 నుండి 12వ తరగతి వరకు విద్యా విధానంపై కూడా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించిన నేపథ్యంలో అధికారులు అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. నివేదికల సమర్పించేందుకు సిద్ధమవుతున్నారు. నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా 10వ తరగతి, ఇంటర్మీడియట్ లకు వేరువేరుగా బోర్డులు లేకుండా ఒకే బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ విషయమై కూడా రాష్ట్ర ప్రభుత్వము దృష్టి సారించింది. పదవ తరగతి, ఇంటర్మీడియట్ కు వేరువేరుగా బోర్డులు లేకుండా ఒకటిగా చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వము రాష్ట్రాలను ఆదేశించింది. దేశంలో 8 రాష్ట్రాలలో మాత్రమే పదవ తరగతి, ఇంటర్మీడియట్ కు వేరువేరుగా బోర్డులు ఉన్నాయి. మిగిలిన రాష్ట్రాలలో ఒకే బోర్డు ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలలో బోర్డులు వేరువేరుగా ఉన్నాయి. ఒకే బోర్డు ఉండాలని కేంద్ర ప్రభుత్వము ఆదేశించడంతో విద్యాశాఖ అధికారులు అధ్యయనం చేస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఒకే బోర్డు కిందికి పదవ తరగతి ఇంటర్మీడియట్ తెచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం 12వ తరగతి వరకు పాఠశాల విద్యాశాఖలోనే ఉండాలి. దేశవ్యాప్తంగా అన్ని బోర్డుల పరిధిలో ఒకే విధంగా ఒకే ప్రమాణాలతో ప్రశ్నాపత్రాలను రూపొందించాల్సిన అవసరం ఉంది. సీబీఎస్ఈ లో 20 మార్కులకు అంతర్గత మార్కులు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ విధానము అమలు చేస్తుండగా తెలంగాణలో ఎందుకు తొలగించారని కేంద్ర ప్రభుత్వము ప్రశ్నించింది. అంతేకాకుండా వృత్తివిద్యకు కూడా పాఠశాలల్లో ప్రాధాన్యత కల్పించి ధ్రువపత్రాలను అందజేయాలని అందుకుగాను బోర్డుల్లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. కేంద్ర ప్రభుత్వ సూచనలు అమలు చేసేందుకు అధికారులు కసరత్తు చేయాల్సిన అవసరం నెలకొంది. నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం రెండు బోర్డులు ఒకే గొడుగు కిందికి రానున్నాయి. ఇంటర్మీడియట్ కూడా పాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉండాలని నూతన విద్యా విధానం పేర్కొనడంతో వచ్చే విద్యా సంవత్సరం నుంచి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు చేయక తప్పదని పలువురు అధికారులు అంటున్నారు.

## పన్నుల సేకరణతో సమకూరుతున్న ఆదాయం

### -జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జనగామ టౌన్, జూలై 5 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వందరోజుల ప్రణాళికలో భాగంగా జనగామ పట్టణములోని అన్ని రకాల వ్యాపార, వాణిజ్య సముదాయాలను సర్వే నిర్వహించి పన్నుల వసూళ్లను చేపట్టినట్లు అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను 1768 ట్రేడ్ లెసెన్స్‌లు ఉన్నాయన్నారు. వాటి డిమాండ్ రూ.28.13లక్షలు కాగా, ఉన్న ప్రతీఒక్క షాపును సర్వేచేసి, ట్రేడ్‌లెసెన్స్‌లు జారీ చేయటం జరిగిందన్నారు. అంతేకాక 2025-26 సం.లో 2125షాపుల అన్నింటికీ కొలతలు విధించి 150షాపులకు రీ మెజర్‌మెంట్స్ చేసి, ట్రేడ్ లెసెన్స్‌లు జారీ చేస్తూ కొత్తగా 357లెసెన్స్‌లు జారీ చేయడం జరిగిందని వివరించారు. జనగామ పట్టణములో మొత్తం అసెస్‌మెంట్స్ 15,574ఇందులో నివాస గృహాలు12,841ఉన్నాయని, నివాసేతర గృహాలు1088, మిక్స్‌డ్ గృహాలు 1645లకు గాను రూ.567.64లక్షల డిమాండ్ ఉందన్నారు. భువన్ సర్వేలో భాగంగా పట్టణములో 2730గృహాలను రీఅసెస్‌మెంట్ చేయగా, రూ.44.89లక్షల డిమాండ్ పెంచడం జరిగినదని, క్రొత్తగా అసెస్‌మెంట్స్ చేయడం జరుగుచున్నదన్నారు. పట్టణములో శిథిలావస్థలో/ కూలిపోయిన (65)గృహాలను గుర్తించి (అట్టి వాటికి రూ.28.43లక్షలు) లను ఆన్‌లైన్ నుండి తొలగించామన్నారు. భవన నిర్మాణానికి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ప్రజలను కోరారు.

## ట్రిపుల్ ఐటీకి ఎంపికైన ఆదర్శపాఠశాల విద్యార్థిని

*బచ్చన్నపేట, జూలై 5 ప్రభాతవార్త :*



ట్రిపుల్ ఐటికి ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఏంపికైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ భారతిదేవి తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థిని బొలుగుల వైష్ణవి ట్రిపుల్ ఐటి బాసర కి ఎంపికైన శుభసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థినికి అభినందనలు తెలియచేశారు,


## వీధి లైట్లు లేక చీకట్లు కమ్ముతున్న గ్రామాలు..?

### తనికెళ్ళలో పాము కాటుకు గురై ఒకరు హాస్పిటల్ పాలు..

### ప్రజలు మొత్తుకుంటున్నా పాలకుల పట్టింపు కరువు..?

**కొణిజర్ల, ప్రభాతవార్త:**

ప్రశ్నించే వాళ్ళు లేకపోతే పాలకుల పాలన అంతా ఇష్టారాజ్యమేనని అన్నట్లుంది. కొణిజర్ల మండలంలో కొన్ని గ్రామాల్లో పాలకుల పాలనాతీరు. ప్రజలకోసమే పాలనాధికారులు ఉన్నా వారి సమస్యలు పరిష్కరించి మెరుగైన సేవలు అందించవలసిన బాధ్యత ఉన్న పాలకులే, ఆ భాద్యత మరచి ప్రజా సమస్యలు పట్టించుకోకపోతే ఎలా అని ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో అపరిష్కృత పారిశుద్యం, వీధిలైట్లు, తదితర సమస్యలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చెందుతూ. ఓ పక్క పారిశుధ్యం పనులు ఎక్కడికి అక్కడ కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి కనబడుతున్నాయని అధికారులకు విన్నవించుకుంటున్నా పట్టించుకోని దుస్థితి ఉందని. మరో ప్రక్క కనీసం గ్రామాల్లో వీధిలైట్లు



లేక వీధుల చీకట్లు కమ్ముకొని అంధకారాన్ని తలపిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులతో మా వీదులు అంధకారంగ లేకుండా వీధిలైట్లు వేసి రాత్రుల్లో చీకటి ఇబ్బందులు తొలగించమని వేడుకుంటున్నా, కనికరం చూపేది కరువైందాన్నట్లుంది అధికారుల తీరు. ఇదిలా ఉండగా శనివారం రాత్రి తనికెళ్ళ గ్రామానికి చెందిన కట్ల నాగరాజు తన ఇంటి నుండి వీధిలోకి వద్దుండగా ఒక్కసారిగా పాము కాటుకు గురై ఖమ్మం ప్రభుత్వం వైద్యాశాలలో చేరవలసిన దుస్థితి దాపరించింది. ఇట్టి విషయమై బాధితుడు మాట్లాడుతూ కనీసం మా బజార్లో వీధి లైట్లు ఉండి ఉంటే పామును గుర్తించి ఉండే వాడినని, లేకపోవడం వల్లే చీకట్లో కనబక పాముకాటుకు గురికావడం జరిగిందని ఆవేదన చెందుతూ, నేనే డబ్బులు పెట్టి వీధి లైట్లు కొనిస్తాను, మీరు వేసి పుణ్యం చేయండని స్థానిక వాట్సాప్ గ్రూప్ వేదికగా అధికారులకు విన్నవించడం గమనార్హం. ఇలాంటి పరిస్థితి చాలా గ్రామాల్లో వీధి లైట్లు లేక ప్రజల ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఇట్టి సమస్య ఇలానే ముమ్మందుకొనసాగితే ఇలాంటి ఘటనలు పునరావృతమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోనవలసి వస్తుంది. కావున సంబంధిత అధికారులు గ్రామాల్లో వీధిలైట్లు, అపరిస్కృత పారిశుధ్య సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మెరుగైన ఆరోగ్య, అవసరాలను సౌకర్యవంతంగా తీర్చిదిద్ది కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## సీసీ రోడ్లు సైడ్ డ్రైన్లు లేక ప్రజల అవస్థలు

### ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

*ములుగు, జూలై 5, ప్రభాతవార్త :*



ములుగు జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రోడ్లపై నడవాలంటే అడుగు తీసి అడుగు వేయడానికి బురద కారణంగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లోని రోడ్లన్నీ బురదమయం అవుతున్నాయి. ప్రధానంగా జిల్లాలోని ఏజెన్సీ గ్రామాలలో రోడ్ల సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో ప్రజలు అవస్థల పాలవుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అంతర్గత రోడ్లు కొన్ని సిసి రోడ్లు అయినప్పటికీ మెజారిటీ రోడ్లు మట్టి రోడ్లుగా ఉండడం జరుగుతుంది. ఈ రోడ్లకు సీసీ రోడ్లు వేయాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. అలాగే రోడ్లకి ఇరువైపులా సైడ్ డ్రైన్లు లేకపోవడంతో మురికి కూపాలుగా మారుతున్నాయి. మురుకు నీటి ఉండి వచ్చే దుర్వాసనతో ముక్కులు పలిగిపోతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి గ్రామాలలోని అంతర్గత రోడ్లను సిసి రోడ్లుగా మార్చాలని డ్రైన్లు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కార్మిక సంఘాల సమావేశం

**కొత్తగూడెం టౌన్, జూలై 5 – ప్రభాతవార్త:**

జులై 9న తలపెట్టిన కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు కొత్తగూడెం లోని రైటర్ బస్తీ ఐఎఫ్టియు కార్యాలయం నందు ముఖ్య సమావేశం జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు,జివిల్బి కేస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చారువాక, టిఎన్టియుసి రాష్ట్ర నాయకులు కోటయ్య పాల్గొని ప్రసంగిస్తూ దేశవ్యాప్తంగా ఎంతో మంది అమరుల త్యాగంతో సాధించుకున్న 44 లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు గా తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని వారన్నారు ఈ దేశంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వ కనీస వేతనాలను అమలు చేయడం లేదని వారన్నారు. ఎన్నో ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని వాటిని భర్తీ చేసే పరిస్థితుల్లో ప్రభుత్వాలు లేకపోగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తున్నారని వారు విమర్శించారు.పారిశ్రామిక రంగాలను జాతీయం చేస్తామని ఎన్నికల్లో హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్నాయని వారన్నారు. దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని సమాన పనికి సమాన వేతనం



అమలు చేయడం లేదని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వ్యవస్థను పర్మినెంట్ చేయాలని పెండింగ్లో ఉన్న 57 జీవోలని అమలు చేయాలని వారు అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కోసం మాత్రమే పనిచేస్తుందని కార్మిక వర్గం కోసం పనిచేసే విధంగా లేదని వారు అన్నారు అందులో భాగంగానే ఖనిజ సంపద ఉన్న దగ్గర ఆయా రాష్ట్రాల పర్మిషన్లు లేకుండానే కార్పొరేట్ శక్తులైన ఆదాని అంబానీలకు తాకట్టు పెడుతున్నారని వారన్నారు. మరోపక్క రాష్ట్రాలకు ఉన్న హక్కులని కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వమే ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తుందని వారు విమర్శించారు ఈ సమస్యల పరిష్కారం కోసం జూలై 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను కార్మికులు కర్షకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్ జిల్లా కోశాధికారి మోత్కూరి మల్లికార్జునరావు జిల్లా నాయకులు వాసు,వివిధ కార్మిక సంఘాల నాయకులు శ్రీను కృష్ణ శరత్ రామకృష్ణ రాజేష్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**-సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

జూలై 9న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావులు పిలుపునిచ్చారు. పార్టీ శాఖ కార్యదర్శి చెన్నూరి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన అశోక్ నగర్ కొత్త కాలనీ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. జూలై 9న జరగబోయే సార్వత్రిక సమ్మె కేవలం కార్మిక సమస్యలు మాత్రమే కాదని పెరుగుతున్న



ధరలు, నిరుద్యోగం, మహిళలపై హింస తదితర సమస్యలు పై జరిగే ప్రజా ఉద్యమమని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ దేశంలోని కోట్లాదిమంది ప్రజల ప్రయోజనాలను సామ్రాజ్యవాదానికి, కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో గోవర్ధన ఝాన్సీ, లంబు రమణ, హైమావతి, ఎర్రం శెట్టి రాము,పూర్ణిమ దేవి, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళలు ముందుగా పీహెచ్సీలలోకి చేరాలి

**-మారుమూల గ్రామాలను వైద్యాధికారులు**





**చర్ల, ప్రభాతవార్త :**

వైద్యాధికారి డా.నగేష్ చర్ల మండలంలోని మారుమూల గ్రామాలైన బత్తెనపల్లి, బట్టిగూడెంలను శనివారం సందర్శించారు. గర్భిణీ స్త్రీలను ప్రసవం కొరకు ముందుగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని కోరారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలను, పిల్లతల్లులను సందర్శించి వారికి తగిన సలహాలు, సూచనలు చేశారు. వర్షాకాలంలో వాగులు పొంగుతాయని, కాబట్టి ముందుగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి సుఖవంతమైన ప్రసవం చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా పిల్లతల్లులకు అందుతున్న టీకాలను పరిశీలించారు. వారికి టీకాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోహెల్త్ హెచ్ఇవి సంధ్య, హెల్త్ అసిస్టెంట్ వరప్రసాద్, యమ్ఎల్హెచ్పి కవిత, ఆశా కార్యకర్త జోగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలి

**కగారు పేరుతో చేస్తున్న మరణకాండాన్ని వెంటనే ఆపేయాలి**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పైల శాంతి కుమార్**

***రేగొండ జూలై 05 ప్రభాతవార్త :***

కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో వెంటనే చర్చలు జరపాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పైల్ల శాంతి కుమార్ అన్నారు. శనివారం గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల ద్వితీయ మహాసభను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా సిపిఐ పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు మార్క రామన్న ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా హజరైన రైతు సంఘం గౌరవ జిల్లా అధ్యక్షుడు మామిడాల సమ్మిరెడ్డి, సిపిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహాయ కార్యదర్శి పైల శాంతి కుమార్ లు మాట్లాడారు. పేద ప్రజల పక్షాన పోరాడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. దున్నేవాడికి భూమి కావాలని పెద్ద ఎత్తున పోరాటాలు చేసి లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో అమాయకుల్ని, దేశ పౌరుల్ని, ఆదివాసుల్ని, మావోయిస్టు పార్టీ నాయకుల్ని హతమార్చుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం అటవీ సంపదను కార్పొరేట్ శక్తులైన ఆదాని, అంబానీలకు అప్పచెప్పడం కోసం మాత్రమేనని ఆరోపించారు. ఆపరేషన్ కగారు పేరుతో చేస్తున్న మరణకాండాన్ని వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల కార్యదర్శి బొమ్మ రాజు, సీనియర్ నాయకులు గుంటి చంద్రమౌళి, సిపిఐ రేగొండ మండల కార్యదర్శి పెంట రవి, నాయకులు బోట్ల చంద్రమౌళి, యాద బుచ్చయ్య, గుండు సమ్మయ్య, సదానందం, జాలిగాపు రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## పుచ్చకాయల వీరభద్రం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**- అచ్చమ్మ చిత్రపటానికి నివాళులు**

**కామేపల్లి, జూలై 5 ప్రభాతవార్త :**



కామేపల్లి మండల పరి ధిలోని తాళ్ళగూడెం గ్రామానికి చెందిన కామేపల్లి సొసైటీ అ ధ్యక్షులు,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, వీరనారాయణ మాతృమూర్తి పుచ్చకాయల అచ్చమ్మ ఇటీవల మృతి చెందారు.శనివారం జరిగిన సంతాప సభకు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే,సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు పాల్గొని అచ్చమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్య క్రమంలో సిపిఐ పార్టీ మహిళా జిల్లా నాయకురాలు ఏపూరి లతాదేవి,కామేపల్లి మండల కార్యదర్శి పుచ్చకాయల వెంక టేశ్వర్లు,జిల్లా నాయకులు పు చ్చకాయల కృష్ణ యాదవ్, నాయకులు కోటయ్య, వెంకట కృష్ణ,వెంకటస్వామి,సైదులు , రమేష్,లక్ష్మీనారాయణ,లిం గంపల్లి అప్పయ్య,చిన్న వెంక టేశ్వర్లు,వంకాయలపాటి ప్రసా ద్,పుచ్చకాయల రామారావు, శ్రీను,మాజీ ఎంపీటీసీ నల్లమో తు లక్ష్మయ్య, నల్లమోతు వెంక ట నరసయ్య,ధనియాకుల రా మారావు,అంగడాల హనుమం తరావు,ఉపేందర్,ఎర్రబోయిన వెంకటస్వామి తదితరులు పాల్గొని అచ్చమ్మ చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.

## ఘనంగా రామ్ రెడ్డి చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**కామేపల్లి, జూలై 5 ప్రభాతవార్త:**



కామేపల్లి మండల వ్యాప్తంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నా యకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివా రం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్, మండల యువజన కాంగ్రెస్, గ్రామ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో మండల పరిధిలోని పాత లిం గాల,కొత్త లింగాల తదితర గ్రామాల్లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీ ట్లు పంపిణీ చేశారు.చరణ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రాజకీయ రంగంలో మరింతగా రాణించి ఉన్నత పదవులను పొంది ప్రజా సేవ చేసి ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేయాలని ఆకాంక్షించా రు.ఘనంగా నిర్వహించిన రామ్ రెడ్డి చరణ్ రెడ్డి జన్మదిన వేడుకల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి, రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు,మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య,బొడ్డు లక్ష్మీనారాయణ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాల పాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హనుమంత రావు,ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్,మధ్యాహ్నపు రమేష్, వై. రమేష్,గుండ్ల రమేష్, దేవేండ్ల రామకృష్ణ,చల్ల మల్లయ్య, మండల మహిళా అధ్యక్షురా లు బి.అనురాధ, నల్లమోతు వెంకట నరసయ్య, పర్షియా, మోహన్,నాగయ్య తదితరు లు పాల్గొన్నారు.

# యువతకు సహకార రంగాల్లో శిక్షణ, ఉపాధి అవకాశాలు

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ జూలై 05 ప్రభాత వార్త :

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 వేడుకల్లో భాగంగా శనివారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన "ఏ పేడ్ మాకే నామ్ పే"వనమహోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై మొదటి శనివారం జరుపుకుంటారని సహకార స్ఫూర్తిని సహకార ఉద్యమం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు సహకార సంస్థలపై అవగాహన పెంచడం వాటి విజయాలు, అంతర్జాతీయ సంఘీభావం,ఆర్థిక సామర్థం, సమానత్వం ,ప్రపంచ శాంతి యొక్క ఆదర్శాలను ప్రోత్సహించడం దీని లక్ష ్యం అన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రకటన ప్రకారం అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 కింద ఈ వేడుకలు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.



సహకార సంస్థల పాత్రను వాటి ప్రయోజనాలను సామాజిక ప్రభావాన్ని విశ్వవ్యాప్తంగా తెలియజేయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. 2012లో మొదటి అంతర్జాతీయ సహకార సంవత్సరం నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఐక్యరాజ్యసమితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర మొత్తం ఈ వేడుకలు నిర్వహించాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సహకార శాఖ అధికారులు,నాబార్డ్,రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతినిధులు పాల సమాజం అంతర్జాతీయ సహకార వేడుకల్లో పాల్గొంటున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా సహకార బ్యాంకులు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రుణ కల్పన,ఎరువుల సరఫరా, మార్కెటింగ్ వంటి సేవలు రైతులకు అందజేస్తున్నాయని డైరీ హౌసింగ్ వినియోగదారుల వంటి అనేక రంగాల్లో ఈ సహకార సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని అన్నారు. తెలంగాణలో మహిళా సహకార సంఘాలు స్వయం సహాయక సమూహాలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. యువతకు సహకార రంగాల్లో శిక్షణ ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని రైతుబంధు భీమ వంటి పథకాలు సహకార సంస్థల సహకారంతో సమార్ధవంతంగా అమలవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మాలోతు వాల్య నాయక్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఏసిఎస్ చైర్మన్ విజ్జిన్ రావు, మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయాల నరసయ్య, నాయకులు మైస బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, బండారి దేవేందర్, షబ్బీర్, పెండెల ఉపేందర్, కోయిల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలి

భూపాలపల్లి, జూలై 05, ప్రభాతవార్త



కార్మికులకు నష్టాన్ని కలిగించే నాలుగు నల్ల చట్టాలను కేంద్రం వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఏఐటీయూసీ మధుగాని విజయేందర్, ఐఎన్టీయూసీ జోగబుచ్చయ్య, సి ఐ టియు కంపేటి రాజయ్య, టీబీజీకేఎస్ బడితల సమ్మయ్య లు డిమాండ్ చేశారు. కేటీకే ఓసి3 యూజీ గని లో పిట్ సెక్రటరీ ఎల్ శంకర్ అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్లో జాతీయ సంఘాల జేఏసీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు విభజించి కార్మిక హక్కులను కాల రాసిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభున్వత్వ బీజేపీ చట్టాలు సవరణ చేసి 4 నల్ల చట్టాలను తీసుకొచ్చి కార్మికులకు అన్యాయం చేయబోతుందని వాపోయారు. ఈ నాలుగు నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను భూపాలపల్లి ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో పనిచేసే కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ సంఘాల నాయకులు నూకల చంద్రమోళి, కార్మికులు పాల్గొన్నారు.

# సందడిగా గోరింటాకు వేడుకలు

భూపాలపల్లి, జూలై 05, ప్రభాతవార్త



ఆషాడ మాసం పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా భూపాలపల్లి ఏరియా సింగరేణి సేవా మరియు లేడీస్ క్లబ్ ఆధ్యక్షురాలు శ్రీమతి ఏనుగు సునీత రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా మహిళలు అందరికీ పండుగ వాతావరణం లో గోరింటాకు పోటీలను నిర్వహిచడం జరిగింది . ఈ గోరింటాకు పోటీలలో విజేతలు అయిన వారికి బహుమతులను సేవ ఆధ్యక్షురాలు చేతులమీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గోరింటాకు చర్మ వ్యాధుల నుంచి రక్షి స్తుందని, ఒంట్లోని వేడిని తగ్గిస్తుందని, గోరింటాకు అనేది సాంప్రదాయకంగా, సౌందర్య సాధనంగా, అలాగే ఆరోగ్యపరంగా అనేక ఉపయోగాలు కలిగి ఉందని గోరింటాకు జుట్టుకు బలాన్ని ఇవ్వడానికి, మరియు చుండ్రును తగ్గించడానికి ఉపయోగపడు తుందని, ఆషాడ మాసం లో గోరింటాకు అలంకరణ తెలుగు వారి సంప్రదాయం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ మెంబర్స్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఉన్నతాధికారులను కలిసిన ఐ ఎన్ టి యు సి బృందం

భూపాలపల్లి, జూలై 05, ప్రభాతవార్త



హైదరాబాద్ లోని సింగరేణి భవన్ యందు ఐ ఎన్ టి యు సిసెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ సి అండ్ ఎండి మరియు డైరెక్టర్ పా లను కలిసిన ఐ ఎన్ టి యు సి ముఖ్య నేతల బృందం పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా అనేక పెండింగ్ సమస్యలు మరియు హామీలు వెంటనే అమలు చేయాలని కోరారు ముఖ్యంగా, కార్మికుల సొంత ఇంటి కల, కార్మికుల పెరిక్స్ మీద ఐటీ మాఫీ, డిస్మిస్ కార్మికుల సమస్యలు, మారుపేర్ల మార్పు, కొత్త బొగ్గు గనుల ప్రారంభం, సిపిఆర్ఎంఎస్ కార్డ్ 8 లక్షల నుండి 10 లక్షల కి పెంపు వంటి అంశాలు పై చర్చించారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, త్యాగరాజన్, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ దాస్ ,రిజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, సీనియర్ నాయకులు శంకర్రావు, పానుగంటి వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయండి

భూపాలపల్లి, జూలై 05, ప్రభాతవార్త



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 5వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్ పలిమల మండల కేంద్రంలో సిపిఐ నాయకులతో కలిసి వాల్ పోస్టర్లను(గోడ పత్రికలు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోతుకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతు 99 వసంతాలను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మహాసభలను ఈ నెల జులై 13 14వ తేదీన రేగొండ ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ జిల్లా మహాసభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిలు గా హాజరవుతున్నారని తెలిపారు. మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధికై చర్చించి భవిష్యత్ కార్యక్రమం రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా పలిమల మండలం అభివృద్ధి ఆమడ దూరం లో ఉంది అన్నారు. పలిమల మండల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించాలని కోరారు. పలిమల మండలంలోని పోడు చేసుకున్న రైతులకు పట్టాలి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజ్ సతీష్, మండల నాయకులు మట్టి సర్వేష్, మట్టి కృష్ణ, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్ అమీలే శ్రీనాథ్, శ్రీకాంత్, అంజి బాబు, మారవేణి వెంకట్, పోడెం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగిలేటిని కలిసిన ఐఎన్టీయూసీ నాయకులు

భూపాలపల్లి, జూలై 05, ప్రభాతవార్త



సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చాలని ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కలవడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, త్యాగరాజన్, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ దాస్ ,రిజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, సీనియర్ నాయకులు శంకర్రావు, పానుగంటి వెంకట స్వామి ,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

## చిట్యాల, టేకుమట్ల మండలాల బాధితులకు సీఎంఆర్ చెక్కుల పంపిణీ

చిట్యాల, జూలై 5 ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పునరుద్ఘాటించారు. ఈ మే రకు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి అధ్యక్షతన శనివారం చిట్యాల, టేకుమట్ల మండలాలకు చెందిన 39 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా పాలన లో ప్రతి అర్హుడైన లబ్ధిదారులకి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ సహాయనిది నీ అందించి, పార్టీ ఔదార్యాన్ని చాటుకుంటుందని చెప్పారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లను కైవసం చేసుకుని సత్తా చాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం డిసిసిబి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి వ్యక్తి విరివిగా మొక్కలు నాటి సంరక్షి ంచాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, జిల్లా మండల నాయకులు కాజర్ల అశోక్, ముకిరాల మధు వంశీకృష్ణ, చిలుకల రాజ కొమురయ్య, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, దొడ్డి కిష్టయ్య, నాయకులు కత్తి సంపత్, తోట గట్టయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పువ్వాటి వెంకటేశ్వర్లు, చిలుముల రాజమోళి గంగాధరి రవీందర్, మాజీ ఎంపీటీసీ లు దెబ్బేట అనిల్ , సర్వ ఉమా , గడ్డం కొమురయ్య,పర్లపల్లి కుమార్, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# జూలై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: జేఏసీ పిలుపు

రుద్రంపూర్, జూలై 5 – ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని, కోల్ ఇండియా, సింగరేణి సంస్థలకు బొగ్గు బ్లాక్ లను కేటాయించాలని ఏఐటీయూసీ , ఐఎన్టియూసి, సిఐటియు, టిబిజికేఎస్ నాయకులు పేర్కొన్నారు. కొత్తగూడెం ఏరియా పీవీకే 5గనిలో ఐఎన్టియూసి పిట్ కార్యదర్శి చిలక రాజయ్య అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్ లో ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,ఏ ఐ టీ యు సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ జె రమేష్, టీ బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య తదితర నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపశమరించుకోవాలని దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం పెడ పెడచెవిన పెడుతుందని పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ అమలు అయితే పర్మిట్ ఉద్యోగ స్థానంలో ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వస్తుందని, యూనియన్లను నిర్వీర్యం చేసే విధంగా , యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు అధికారం రిజిస్ట్రార్ కు కల్పించబడిందని, భవిష్యత్తులో కొత్త యూనియన్ రిజిస్ట్రేషన్ ప్రారంభము అయ్యే అవకాశాలు లేవని తెలిపారు. మేనేజ్మెంట్ తన ఇష్టం వచ్చిన వారిని గుర్తింపు సంఘంగా నియమించుకోవచ్చని ఈ కోడ్ లో ఉందని అన్నారు. సీఎం పిఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 శాతం నుండి 10 శాతానికి తగ్గించే విధంగా ఉందని దీని మూలంగా ఉద్యోగులకు రిటైర్డ్ అయ్యే సమయానికి లక్షలాది రూపాయలు నష్టం జరుగుతుందని కంపెనీకి నష్టం వస్తే పీఎఫ్ అమోంట్ నుండి రిక్వైరీ మినహాయింపు పొందవచ్చు అని తెలిపారు. లేబర్ ఇన్స్పెక్టర్ పేరు ఫెసిలిటేటర్ గా మార్చారని కార్మికులకు అనుకూలంగా ఉండే అతను యాజమానికి అనుకూలంగా మారే అవకాశాలు ఉన్నాయని ఈ కోడ్లో ఉందని తెలిపారు. కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర , ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 సమ్మె జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, జె గట్టయ్య, కత్తెర్ల రాములు,సందబోయిన శ్రీనివాస్, హుమాయూన్, ఎస్ నాగేశ్వరావు, భూక్యా రమేష్,డీవీ రమణ,కుర్రు రమేష్,సాయిపవన్,రాంచందర్,అదేవిదంగా ఐ ఎన్ టీ యు సి నుండి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, పోశం శ్రీనివాస్, సకినాల సమ్మయ్య, చిలక రాజయ్య, సీతారాం, హుస్సేన్, సాంబమూర్తి, బాలు,శంకర్, రామ్మోహన్, వీరన్న, సి ఐ టీ యు జిల్లా అధ్యక్షులు ఏ జె రమేష్ విజయగిరి శ్రీనివాస్,నర్సింహారావు, రమేష్, టీ బి జి కె ఎస్ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను మారిస్తే సహించేది లేదు

- సమ్మె పోరాటాలకు సిద్ధంగా ఉండండి
- ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే సారయ్య

రుద్రంపూర్, జూలై 5 – ప్రభాతవార్త:



జూలై 9న సమ్మెకు పిలుపునిచ్చిన కార్మిక సంఘాల జేఏసీ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడాన్ని నిరసిస్తూ జూలై 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ రోజు కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 గని వద్ద ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్లో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే సారయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సారయ్య మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. శ్రామిక వర్గ పోరాటాలను అణచివేస్తూ, రాజ్యాంగంపై, కార్మిక హక్కులపై దాడి చేస్తూ, చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తోందని ఆరోపించారు. పార్లమెంటులో సంఖ్యాబలం ఉందని నల్ల చట్టాలను ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకుంటోందన్నారు. స్వాతంత్ర్యం రాకముందే అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలు పెట్టుబడిదారులకు అడ్డంకిగా ఉన్నాయని, వాటిని రద్దు చేసి, పెట్టుబడిదారులకు ఉపయోగపడేలా 4 కోడ్లుగా మార్చి కార్మికులను కట్టుబానిసలుగా మార్చేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని సారయ్య విమర్శించారు. దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటాలను పరిహసిస్తూ, బొగ్గు బ్లాకులను వేలం వేసే ఎంఎండిసిఆర్ చట్టాన్ని తీసుకువచ్చి దేశ సంపదను పెట్టుబడిదారుల చేతిలో పెట్టి విదేశాలకు తరలిస్తూ, కార్మిక హక్కులను కాలరాయడానికి మోడీ ప్రభుత్వం పూనుకుందని ఆయన ధ్వజమెత్తారు. ప్రపంచ కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 8 గంటల పని దినాలను నేడు 12 గంటలుగా, 16 గంటలుగా మార్చి పెట్టుబడిదారులకు తొత్తుగా మారి దేశ కార్మిక వర్గానికి ద్రోహం చేస్తున్నారని సారయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను పెట్టుబడిదారులకు అమ్మకానికి పెట్టి కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల బీజేపీ ప్రభుత్వం రైతులపై కూడా ఒక నల్ల చట్టాన్ని అమలు చేయాలని చూసిందని, అయితే దేశ రాజధాని ఢిల్లీలో రైతులు భారీ ఎత్తున పోరాటం చేసి, తిరుగుబాటు చేసి, ప్రాణత్యాగాలతో ఆ నల్ల చట్టాలను రద్దు చేయించి విజయం సాధించారని గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో దేశంలోని అన్ని కార్మిక వర్గాలు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు కూడా ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే చట్టం ఉన్నా అమలు పరచకుండా అన్యాయం చేస్తున్నారని తెలిపారు. సింగరేణిలో ఒక లక్షా 20 వేల పైచిలుకు ఉన్న కార్మికులను క్రమక్రమంగా తగ్గించి నేడు 37 వేలకు కుదించారని, బొగ్గు బ్లాకులను ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి ఇవ్వకుండా టెండర్లను పిలిచి ప్రైవేటువారికి అప్పగిస్తూ పూర్తి స్థాయిలో సింగరేణి సంస్థను ప్రైవేటీకరించడానికి బీజేపీ ప్రభుత్వం పూనుకుందని సారయ్య ఆరోపించారు. జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మె కార్మిక వర్గాల కోసం, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం జరుగుతోందని, ఈ సమ్మెను జయప్రదం చేసి 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్లుగా మార్చకుండా అడ్డుకుని కార్మిక హక్కులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్ మల్లికార్జున్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి హుమాయూన్, ఐఎన్టీయూసీ పిట్ కార్యదర్శి చిలక రాజయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, టీబీజీకేఎస్ బ్రాంచ్ కార్యదర్శి గడప రాజయ్య, కతర్ల రాములు, సాయి పవన్, ఎస్. నాగేశ్వరరావు, సొంతబోయిన శ్రీనివాస్, సాంబమూర్తి, మధు కృష్ణ, కమల్, రాజేశ్వరరావు, బుక్య రమేష్, రామచందర్, కుర్రు రమేష్, క్రాంతి, సుమన్, దాసరి శ్రీను, బివి రమణ, మల్లయ్య, దేవ్ సింగ్, భాస్కర్, గోలే రామకృష్ణ, ప్రసాద్, అనిల్, ధర్మారావు, బాబురావు, మనీష్, శ్రీకాంత్, రఫీ, శ్రీనివాస్, కారంమోహన్, సంతానం, బి. వెంకటేశ్వర్లు, రవి, ఎల్. రామచందర్, విక్రమ్, రమేష్, లక్ష్మణ్, రఘు, చంద్రశేఖర్, ఆకుల శ్రీనివాస్, పీవీకే కార్మికులు, సానుభూతిపరులు, అన్ని యూనియన్ల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం సాధన కమిటీకి ఘన సన్మానం

కొత్తగూడెం టౌన్, జూలై 5 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, డా.బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ లో డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం కోసం మూల స్తంబాలుగా నిలువబడి నిరహార దీక్ష చేసిన అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీకి ఘనంగా సన్మానించిన దళిత, బహుజన సంఘాల జే.ఏ.సి.నాయకులు.మొదటిగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అందరివాడు,నిరహార దీక్షకు పూర్తిగా సహకరించిన లగడపాటి. రమేష్ చేతుల మీదుగా పూల దండ వేసి, ఘనమైన నివాళ్లు అర్పించిన,అనంతరం విగ్రహ సాధన కమిటీకి వేల్పుల. నరసింహారావు,సిద్దెల.రవి, సిద్దెల.తిరుమలరావు, కశిమెల్ల.రమేష్,దేవంగి. వెంకటరమణ లను పూల మాల,శాలువతో ఘనంగా సన్మానించి జై భీమ్ లు తెలిపినారు. మోదుగు జోగారావు మాట్లాడుతూ విగ్రహ సాధన కమిటీకి నిరాహాదీక్ష చేస్తున్న సమయంలో సంఘీభావం తెలిపిన ప్రజాసంఘాల నాయకులకు, రాజకీయపార్టీ నాయకులకు, కులసంఘాల నాయకులకు, అన్ని విద్యార్థి సంఘాల నాయకులకు, మహిళా సంఘాల నాయకులకు, మున్సిపాలిటీ నుంచి సంఘీభావం తెలిపిన కౌన్సిలర్ లకు అన్ని వర్గాల వారికి పేరు, పేరున జై భీమ్, ఉద్యమ నమస్కారాలు తెలిపినారు.త్వరలో వీరందరతో కలిపి పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో గడ్డం. రాజశేఖర్,రాజేంద్ర, ఇస్రం.పుల్లయ్య, ఏడుకొండలు, సంజీవ్, కుమార్ తదితరలు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# బాసర ఐఐటీకి గిరిజన విద్యార్థిని ఎంపిక

- పలువురి అభినందనలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 5 – ప్రభాతవార్త:



తల్లిదండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే అయినా కానీ తమ కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించారు... లక్షల రూపాయలు ఖర్చు చేసి కార్పోరేట్ స్థాయి వైద్యం అందించే స్థోమత ఉన్నా కానీ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందనే విషయాన్ని నిరూపించారు. తండ్రి ఎస్జీటీ, తల్లి ఫిజికల్ సైన్స్ టీచర్గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే తమ కుమార్తెను మాత్రం టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించి చదివించడంతో అందరి ప్రశంసలు అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి కూడా పదో తరగతిలో 546 మార్కులు సాధించి అందరి మన్ననలు అందుకుంది గిరిజన విద్యార్థిని వాంకుడోత్ శ్రీహరిణి పవార్. తండ్రి హాతీరాం నాయక్ ఎంపీపీఎస్ లక్ష్మీపురం, టేకులపల్లి మండలంలో ఎస్జీటీగా, తల్లి పార్వతి కేజీబీవీ టేకులపల్లి స్కూల్లో ఫిజికల్ సైన్స్ టీచర్గా విధులు నిర్వహిస్తున్నారు. 1 నుంచి 5వ తేదీ వరకు కొత్తగూడెం ఎస్ఆర్డీజీ స్కూల్లో చదివించారు. ఆ తర్వాత 6 నుంచి 10వ తరగతి వరకు టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివించారు. పదో తరగతిలో 546 మార్కులు రావడంతో ఆమెకు బాసర ఐటీలో సీటు దక్కింది. ఈ నెల 9వ తేదీన క్యాంపస్లో చేరాలని సమాచారం అందింది.

# కేంద్ర మంత్రిని సన్మానించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

కొత్తగూడెం టౌన్, జూలై 5 – ప్రభాతవార్త:



బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి నుండి నూతన బాధ్యతలు స్వీకరించిన వి రాంచందర్ రావును బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది. రాష్ట్ర బీజేపీ కార్యలయంలో కేంద్ర బొగ్గు ఘనులు, మైనింగ్ మినిస్టర్ జి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

కొత్తగూడెం టౌన్, జూలై 5 – ప్రభాతవార్త:

అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా పీఏసీఎస్ కొత్తగూడెం ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవనీయులైన జిల్లా సహకార శాఖ అధికారి ఏ శ్రీనివాసరావు గారు మరియు సొసైటీ చైర్మన్ శ్రీ మండే వీర హనుమంతరావు గారు పాల్గొని మునగ మరియు గానుగ మొదలగు మొక్కలను నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి శ్రీదేవి, ఉషా, సొసైటీ సెక్రటరీ పండ్ల సారయ్య సంఘ సిబ్బంది, తినివీ మమత, రైతులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూలై 5 – ప్రభాతవార్త:**



సమాజంలో పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. శనివారం పాల్వంచ మండలం పరిధిలోని సోముల గూడెం సొసైటీ ధాన్యం కొలుగోలు కేంద్రం వద్ద కొత్వాల తో పాటు సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, పాలకవర్గ సభ్యులు, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన పర్యావరణ కాలుష్యం నివారణ జరుగుతుందన్నారు. వర్షాలు కురుస్తాయని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, పాలకవర్గ సభ్యులు చౌగాని పాపారావు, మైనే ని వెంకటేశ్వరరావు, భూక్య కిషన్, సీఈవో జి లక్ష్మీనారాయణ, సోముల గూడెం పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్యామ్, మాజీ ఎంపీటీసీ భూక్య శంకర్, గ్రామస్తులు కళారావు, కలకొండ నరసింహారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- వైద్యాధికారి సంఘమిత్ర**

**ఆళ్లపల్లి జూలై 05 ప్రభాతవార్త:**



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక వైద్యాధికారి సంఘమిత్ర అన్నారు. మండల కేంద్రంలోని శనివారం మర్కోడు సబ్ సెంటర్ పరిధిలో నడిమిగూడెం గ్రామంలో సీజన్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ మొదలకు జ్వరాలు రాకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాలంలో దోమలు అధికంగా వృద్ధిచెందుతాయని నీరు నిల్వ ఉండే ప్రాంతంలోనే ఎక్కువగా దోమలు అధికమవుతాయని ఇంట్లో కూలర్లలో చిన్న చిన్న డబ్బాలలోను నీరు నిలవడంతో డెంగ్యూ సంబంధించిన దోమలు వృద్ధి చెందుతాయని అలాంటివి ఏమైనా ఉంటె తక్షణమే నీరు నిల్వ లేకుండా చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎచ్ ఈ టి రమాదేవి హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఆశ్లేషను అభినందించిన విద్యాశాఖ మండలాధికారి ఆనంద్ కుమార్

**- ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మండల స్థాయిలో ప్రథమ స్థానం**

**- పలు రకాల విత్తనాలు 45 కేజీలు సేకరించిన షేక్ ఆశ్లేష**

**అన్నపురెడ్డిపల్లి, జూలై 05, ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీ అభివృద్ధికై పలు రకాల విత్తనాలు సేకరణలో 45 కేజీలు విత్తనాలను షేక్ ఆశ్లేష సేకరించి. ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపింది. కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచనలుతో మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులు.చింత, కుంకుడు, తునికి, తాని, మేడి, నల్లమద్ది, మామిడి, మారేడు, టేకు, పనస, కనుగ, అశోక, బాదం, ఈత, తాటి మొదలగు చెట్ల విత్తనాలను, కూరగాయల విత్తనాలను విద్యార్థులు సేకరించారు. అత్యధిక విత్తనాలు సేకరించిన పాఠశాలల ఎంపిక కార్యక్రమంను శనివారం నిర్వహించారు. అటవీ అభివృద్ధికి, పాఠశాలల్లో పచ్చదనం పెంచడం కోసం పాఠశాలలు, కాంప్లెక్స్ స్థాయి, మండల, జిల్లాస్థాయిల్లో అత్యధిక విత్తనాలను సేకరించిన పాఠశాలలను గుర్తించి.కాంప్లెక్స్ స్థాయిలో ప్రథమంగా నిలిచిన పాఠశాలకు వెయ్యి రూపాయలు,మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన పాఠశాలకు ఐదు వేలు రూపాయలు,జిల్లా స్థాయిలో ప్రథమంగా నిలిచిన పాఠశాలకు యాభై వేలు రూపాయలు బహుమతిగా ప్రకటించారని.ఎంఈఓ ఆనంద్ కుమార్ తెలిపారు.అన్నపురెడ్డిపల్లి కాంప్లెక్స్ పరిధిలో అబ్బుగూడెం ప్రాథమికోన్నత పాఠశాల.ఎర్రగుంట కాంప్లెక్స్ పరిధిలో ఎర్రగుంట ఉన్నత పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచాయని.ఎర్రగుంట ఉన్నత పాఠశాల ఏడో తరగతి విద్యార్థిని షేక్ ఆశ్లేష. 45 కేజీలు వివిధ రకాల విత్తనాలను సేకరించి.పాఠశాలను మండలంలో ప్రథమ స్థానంలో నిలిపిందన్నారు.అన్నపురెడ్డిపల్లి మండలంలో అత్యధిక విత్తనాలను సేకరించటంలో విద్యార్థులను ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయులను,ఆశ్లేషను ప్రత్యేకంగా అభినందించి.ఐదు వందలు నగదును విద్యాశాఖ మండలాధికారి ఉండేటి ఆనంద కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలన్నారు.జులై, ఆగష్టు నెలల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని హితవుపలికారు. విద్యార్థులు సేకరించిన విత్తనాలను అటవీ శాఖ సమక్షంలో సమీప అటవీ ప్రాంతంలో విత్తనాలు నాటిస్తామని స్పష్టం చేశారు. విత్తనాల సేకరణ పాఠశాలల ఎంపికలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంగోత్ వెంకటేశ్వర రావు, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్లు శిరీష, నాగమణి, మండల కంప్యూటర్ ఆపరేటర్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న సమ్మె కు సన్నద్ధం కావాలి

**- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్**

**- హైర్ బస్ ఓనర్స్ కు సమ్మె నోటీసులు ఇచ్చిన హైర్ బస్ సీఐటీయూ కార్మికులు**

**కొత్తగూడెం టౌన్, జూలై 5 – ప్రభాతవార్త:**



నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు ఐక్యంగా ఉద్యమలు నిర్వహించాలి. కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, ఇరవై తొమ్మిది కార్మిక చట్టాల అమలుకు సమరశీల పోరాటాలు తప్పవని,దానిలో భాగంగానే జూలై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కి కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, ఈ పిలుపుని జిల్లా లో అత్యంత జయప్రదంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అన్నారు. ఎయిర్బస్ యూనియన్ ఆధ్వర్యంలో ఓనర్లకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి,కార్మిక భద్రత కి,సంక్షేమానికి అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారని అన్నారు.కార్మిక చట్టాలని కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం ముజువాణి ఓటుతో పార్లమెంట్ లో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని అన్నారు. కార్పొరేట్ యాజమాన్యాలను సంతృప్తి పరచడానికి,వారి ఆదాయాలను మరింత రెట్టింపు చేయడానికి,కార్మిక వర్గం ముల్లులు పీల్చి పిప్పి చేయడానికి నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.ఇప్పటికే దేశం లోని బిజెపి పాలిత రాష్ట్రాలలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నారని,బిజెపి మిత్రుడుగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏడాది పాలను పూర్తైనా సందర్భం లో కార్మికులకు ఎనిమిది గంటల పని స్థానంలో పది గంటల పని దినాన్ని అమలు చేస్తున్నారన్నారు.కాంగ్రెను పాలిత కర్ణాటక,రాజస్థాన్ లలో నాలుగు లేబర్ కోడ్ ల అమలుకు రంగం సిద్ధమ్ చేశారన్నారు.ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్నా,కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం తప్ప మరొకటి లేదన్నారు.కార్మిక చట్టాల పరిరక్షణ కొరకు జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ని జిల్లా అన్ని రంగాల్లో అత్యంత జయప్రదంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు రామారావు హెయిర్ బస్ యూనియన్ కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# పైడిపల్లి మనోహర్ పాడె మోసి, అంత్యక్రియల్లో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ టౌన్, జూలై 5 – ప్రభాతవార్త:**



సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కాంట్రాక్టర్ పైడిపల్లి మనోహర్ రావు అనారోగ్యంతో మరణించారు. శనివారం జరిగిన అంతిమయాత్ర లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అంతిమ యాత్ర సందర్భంగా మనోహర్ పాడెను కొత్వాల మోశారు. మనోహర్ కుమారుడు పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ తో కలిసి అంతిమ యాత్ర లో పాల్గొన్నారు. అంతిమ యాత్ర గట్టాయి గూడెం లోని ఆయన స్వగృహం నుండి బయలుదేరి నటరాజ్ సెంటర్, కేఎస్పీ రోడ్, అల్లూరి సెంటర్, పాండురంగాపురం రోడ్డు నుండి స్మశాన వాటిక వరకు సాగింది. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పక్షాల నాయకులు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, వాటర్ సప్లై సిబ్బంది, కాంట్రాక్టర్లు మనోహర్ స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడి స్కూల్ కు కుర్చీల వితరణ

**పాల్వంచ టౌన్, జూలై 5 – ప్రభాతవార్త:**



విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సామాజిక సేవకులు రూప్లా నాయక్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో వివేక్ జైన్, డైరెక్టర్ ఐటీ ఎంటర్ప్రైజ్ అప్లికేషన్స్, కన్స్ట్రక్షన్ స్పెషాలిటీస్, యూఎస్ఏ వారి ఆర్థిక సహకారంతో పాల్వంచ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లక్ష్మీప్రసన్న సిడిపిఓ చేతులమీదుగా జగన్నాధపురం సెక్టార్ రంగాపురం అంగన్వాడి కేంద్రం నందు 12 వేల రూపాయల ఆర్థిక సహకారంతో 20 కుర్చీలను అంగన్వాడి కేంద్రానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి దాను, సెక్టార్ సూపర్వైజర్ అశోకకుమారి, అంగన్వాడీ టీచర్ ఉమాదేవి,ఆయా మరియు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తాహసిల్దార్ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ యాదవ్

**ఆళ్లపల్లి జూలై 05 ప్రభాతవార్త:**



మండల నూతన తహసిల్దార్ గా శ్రీనివాస యాదవ్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లపల్లి నూతన మండలం ఏర్పడ్డాక 2016 సంవత్సరంలో మొదటి తహసీల్దారిగా బాధ్యతలు తీసుకున్నానని. సంవత్సరం కాలం పాటు ఇక్కడ ప్రజలతో మమేకమై పనిచేశానని. ఇప్పుడు కలెక్టర్ కార్యాలయంలో పని చేస్తూ తహసిల్దార్ బదిలీలలో భాగంగా మళ్లీ ఆళ్లపల్లి మండలానికి సేవలు చేయడానికి బాధ్యతలు తీసుకున్నానని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎర్రయ్య ఆర్ ఐ రామయ్య జూనియర్ అసిస్టెంట్లు అటెండర్ లు తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- అఖిల పక్ష నాయకులు**

బోనకల్, ప్రభాతవార్త :

ఈ నెల 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని వామపక్ష నాయకులు, ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. మండల కేంద్రం లోని సిఐటియూ కార్యాలయంలో ఆ సంఘం కన్వీనర్ బోయినపల్లి వీరబాబు అధ్యక్షతన అసంఘటిత కార్మిక సంఘాల ఉమ్మడి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు లు మాట్లాడుతూ జులై 9 వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి కార్మిక , కర్షక, విద్యార్థి, యువజన, మహిళ, ,ప్రభుత్వ, ప్రైవేట్ సంఘాలలో పనిచేసే సంఘటిత, అసంఘటిత కార్మికులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చి కార్మికులపై పని భారం మోపిందని అన్నారు. గతంలో రోజుకు ఒక కార్మికుడు ఎనిమిది గంటలు పని చేస్తే ప్రస్తుతం మోడీ ప్రభుత్వం 12 గంటలు పని చేయాలని లేబర్ కోడులు తెలియజేస్తున్నాయని అన్నారు. ధరలను అదుపు



చేయలేక ధరలు పెంచడం వలన కార్మికులపై భారాలు పడుతున్నాయని అన్నారు. కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని, ఈపీఎఫ్ పెన్షన్ 9 వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్సును ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ ని రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీం కోర్టు తీర్పు అమలు చేయాలని, మోటార్, హమాలీ వర్కర్స్ కి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రైతాంగానికి కనీస మద్దతు ధరను ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించరాదనే డిమాండ్లతో కార్మిక వర్గం ఒక రోజు సమ్మె చేసి, నిరసన తెలపాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారీ సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు బంధం శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్ యూనియన్ నాయకులు షేక్ ఖాదర్ బాబా, బంధం గోవర్ధన్, సుధాకర్, దాసరి శ్రీను, ఆళ్తోటి యేసు, రామన సరోజినీ, తులసమ్మ, కొంగర భాస్కరరావు,జయరాజు తదితరులు పాల్గొన్నారు.




# ట్రిబుల్ ఐటీ సీటు సాధించిన జమలాపురం పాఠశాల విద్యార్థి

ప్రభాతవార్త, ఎర్రుపాలెం , జులై 4:



మండల పరిధిలోన్ని జమలాపురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో మండల మొదటి స్థానం సాధించిన జమలాపురం గ్రామానికి చెందిన పాముల వరుణ్ సందేశ్ బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించారని హెచ్ఎం నాగులవంచ జ్యోతి శ్రీ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జమలాపురం ప్రభుత్వ పాఠశాలలో చదివి ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం పాఠశాలకు గ్రామానికి గర్వంగా ఉందన్నారు. ఉత్తమ బోధనతో పాటు విద్యార్థులు ఎలా ఉండాలి అనేదానిపై దిశా నిర్దేశం చేసే పాఠశాల ఉపాధ్యాయుల సారధ్యంలో చక్కటి క్రమశిక్షణతో పట్టుదలతో శ్రమించి పబ్లిక్ పరీక్షలలో ఎర్రుపాలెం మండల టాపరుగా నిలివాడని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచే ట్రిబుల్ ఐటీ బాసర్లో సీటు సాధించిన వరుణ్ సందేశ్ పాఠశాల విద్యార్థులందరికీ ఆదర్శం కావాలన్నారు.ప్రతిభకు పేదరికం అడ్డు కాదని ఆత్మవిశ్వాసంతో ఉపాధ్యాయుల మార్గ నిర్దేశికత్వంలో క్రమశిక్షణతో దేనినైనా సాధించవచ్చునని వరుణ్ సందేశ్ నిరూపించాడని కొనియాడారు.వారి తల్లిదండ్రులు కూడా కుమారుని చదువుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పంపేవారని అన్నారు.అనంతరం వరుణ్ సందేశ్‌ని ఉపాధ్యాయులు, విద్యార్థులు, అభినందించారు.ఈ కార్యక్రమంలో జమలాపురం ఆలయ మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి,లక్కిరెడ్డి నారాయణరెడ్డి, లక్ష్మణరావు, ఉపాధ్యాయులు బాలకృష్ణ,వీరమాచినేని వచలాదేవి,పద్మజ, తిరుమల,సుమలత,లక్ష్మి, శ్రీను విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతిభకు దక్కిన అరుదైన గౌరవం...

**- శ్రీ గ్లోబల్ హై స్కూల్లో రికార్డుల మోత...**

**- నాగులవంచలో వికసించిన మరో ఆణిముత్యం...**

**- పలువురు అభినందనలు వెల్లువ..**

చింతకాని ప్రభాతవార్త జులై 5:

కష్టపడి చదువుకున్న చదువుకు అరుదైన గౌరవం దక్కుతుందన్నా నానుడి వాదం నిజమైంది..పేదరికంలో పుట్టి బ్రతుకుతెరువు కోసం చత్తీస్గఢ్ రాష్ట్రం నుంచి నాగులవంచకు వలస వచ్చి నాగులవంచ శ్రీ గ్లోబల్ హైస్కూల్లో పదో తరగతి విద్యాభ్యాసం చేసి బోనకల్ ,చింతకాని మండలాలలో మొదటి ర్యాంకు సాధించటమే కాకుండా బాసర ట్రిపుల్ ఐటీలో (శిబిగేరిగి ) సీట్లలో సీటు సాధించి ఆణిముత్యం లా నిలిచాడు మండలంలో శ్రీ గ్లోబల్ హై స్కూల్ నాగులవంచలో గత సంవత్సరం ఎండి సోహెల్ పదో తరగతి చదువుకున్నాడు ఎం.డి సోహెల్ 202526 విద్యా సంవత్సరం ప్రవేశం కోసం జరిగినటువంటి ట్రిపుల్ ఐటీ క్యాంపస్ జాబితాలో సీటును కైవసం చేసుకోవడం జరిగింది. ట్రిపుల్ ఐటీ ప్రవేశాల



కోసం ఈసారి 1500 సీట్లతో పాటు ఈ ఏడాది కొత్తగా మహబూబునగర్ లో ఏర్పాటు చేసిన క్యాంపస్ తో సహ మొత్తం 1680 సీట్ల గాను 20, 258 దరఖాస్తులు రాగా అందులో ఎండి సోహెల్ విద్యార్థి కూడా ఒక సీటును సాధించడం జరిగింది.. ఈ విద్యాసంస్థకే గర్వకారణంగా ఇంతటి ప్రతిభ కనబరిచిన ఎం.డి సోహెల్ ను శ్రీ గ్లోబల్ హై స్కూల్ వ్యవస్థాపకులు ఇనుకుల్ల దివాకర్ రెడ్డి , తిరుపతిరెడ్డి , పాఠశాల ప్రిన్సిపల్ రామారావు , వైస్ ప్రిన్సిపల్ చాపల మధుగు తిరుపతిరావు , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అంతేకాకుండా 2025 26 సంవత్సరం గాను చింతకాని, బోనకల్ మండలం లో ఉన్నటువంటి స్కూల్స్ లలో కూడా అత్యధికమైన మార్కులు పదో తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన సంగతి తెలిసిందే. ఇంతటి విజయానికి కారకమైనటువంటి తల్లిదండ్రులకు అభినందనలు వెల్లివిరిశాయి అదే విధంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించడం విశేషం...

# ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

మధిర ప్రభాతవార్త, జులై 5:

మండల పరిధిలో మడుపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీ వర్షిత బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించాటం జరిగిందని,అదే విధంగా టీ వీ యం హై స్కూల్ విద్యార్థి మాగం యశ్వంత్ లు ట్రిబుల్ ఐటీ లో సీట్ సాధించడం జరిగిందని ఎంఈఓ వై ప్రభాకర్ రావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడుపల్లి టీవీఎం హైస్కూల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివి ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం పాఠశాలకు ,గ్రామానికి గర్వంగా ఉందన్నారు. ఉత్తమ బోధనతో పాటు విద్యార్థులు ఎలా ఉండాలి అనేదానిపై దిశా నిర్దేశం చేసి పాఠశాల ఉపాధ్యాయుల సారధ్యంలో చక్కటి క్రమశిక్షణతో పట్టుదలతో శ్రమించి పబ్లిక్ పరీక్షలలో మధిర మండలములో టాపరుగా నిలివారాని వారు అన్నారు.





తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచే ట్రిబుల్ ఐటీ బాసర్లో సీటు సాధించిన శ్రీ వర్షిత మాగం యశ్వంత్ లను పాఠశాల విద్యార్థులందరికీ ఆదర్శం కావాలన్నారు.ప్రతిభకు పేదరికం అడ్డు కాదని ఆత్మవిశ్వాసంతో ఉపాధ్యాయుల మార్గ నిర్దేశకత్వంలో క్రమశిక్షణతో దేనినైనా సాధించవచ్చునని విద్యార్థులు నిరూపించారని ఆయన కొనియాడారు... పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

# ట్రిబుల్ ఐటీ లో భరత్ విద్యార్థులు ప్రభంజనం..

మధిర ప్రభాతవార్త జులై 5:



2025 26 విద్యా సంవత్సరం ప్రవేశ కోసం జరిగినటువంటి ట్రిబుల్ ఐటీ క్యాంపస్ జాబితాలో భరత్ విద్యార్థులు 4 సీట్లను కైవసం చేసుకోవడం జరిగింది.. ట్రిబుల్ ఐటీ ప్రవేశాల కోసం ఈసారి 1500 సీట్లతో పాటు ఈ ఏడాది కొత్తగా మహబూబనగర్లో ఏర్పాటు చేసిన క్యాంపస్ తో సహ మొత్తం 1680 సీట్లు గాను 20,258 దరఖాస్తులు రాగా అందులో భరత విద్యాలయంలో చదివినటువంటి శీలం రాజశేఖర్ రెడ్డి 579/600, నారెళ్ళ దేహర్ష రెడ్డి 577/600, ఈ .మోక్షజ్ఞ 570/600, శీలం నందు 566/600లకు ట్రిబుల్ ఐటీ లో బాసర, ఒంగోలు నందు సీట్లు సంపాదించారు వారిని, వారి తల్లిదండ్రులను భారత విద్య నికేతన్ యాజమాన్యం శీలం విద్యాలత వెంకటరెడ్డి ప్రిన్సిపాల్ జే.కోటేశ్వరరావు , ఉపాధ్యాయులు, ఉపాధ్యానీయులు టి .ఉమా, డీఎంకే రవీంద్రరెడ్డి, ఇన్చార్జి బి. స్రవంతి ,షేక్ అజీమ్, ప్రసాద్ ,విష్ణు, షేక్ పాషా, నీలిమా,గణేష్ భద్రం ,త్రివేణి లు అభినందించారు.

# గోనె శ్రీకాంత్ కు ఘన సన్మానం...

కొత్తగూడెం టౌన్, జులై 5 - ప్రభాతవార్త:



ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సింగరేణి విశ్రాంత ఏ.జీ.ఎం, ప్రకృతి ఆశ్రమం గౌరవ ఉపాధ్యక్షులు గోనె శ్రీకాంత్ - దయాకుమారి దంపతులను ఘనంగా సత్కరించి సన్మానించారు. సభకు అతిథులుగా హాజరైన వక్తలు మాట్లాడుతూ... శ్రీకాంత్ శేష జీవితం సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు, రాజ్యాంగ పరిరక్షణకు, పర్యావరణ ప్రకృతి సంరక్షణలకు వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు. సన్మాన గ్రహీత గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సాధారణ ఉద్యోగిగా ప్రస్థానం ప్రారంభించి ఏజీఎంగా కొత్తగూడెంలో రిటైర్మెంట్ పొందడం గర్వకారణంగా ఉందన్నారు. తన శేష జీవితాన్ని సామాజిక సమస్యలు పరిష్కారం కొరకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఆశ్రమం కో ఆర్డినేటర్ సుగుణారావు అధ్యక్షతన జరిగిన సభలో అతిథులుగా ఆశ్రమం గౌరవ అధ్యక్షులు, విశ్రాంత



ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల కృష్ణయ్య, గౌరవ సలహాదారులు పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, సింగరేణి విశ్రాంత జీఎం, బహుజన ఐక్యవేదిక కన్వీనర్ శనగ వెంకటేశ్వర్లు హాజరు కాగా, డా. జి. కనకరాజు, బుద్దిస్ట్ కొచ్చర్ల కమలా రాణి, కే హెచ్ ప్రసాద్, శివ, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, మేదర వెంకట ముత్యం, దయాసాగర్, జెట్టి మోహన్, తమ సందేశాలను అందించారు. దంపతులకు మొక్కల ప్రేమికులు చిన్నారులు నైనిక రజ్యా, మహమ్మద్ అఫాన్ లు మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. టి. రాయలింగు, రగన్ బాబు, శనగ ప్రభాకర్, శనగ స్వామి, గండూరి సంజీవరావు, జరీనా బేగం, శోభారాణి లు పాల్గొన్నారు.

# క్రమేపి పెరిగిన గోదావరి

## -సాయంత్రం స్వల్పంగా తగ్గుముఖం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం వద్ద గోదావరి నది ఆదివారం క్రమంగా పెరిగింది. గోదావరి ఎగువన ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షాల కారణంగా గోదావరి నీటిమట్టం పెరిగినట్లు కేంద్ర జలవనరుల శాఖ అధికారులు అంచనా వేశారు.మొన్నటి వరకు ఇసుక దిబ్బలు, బండరాళ్ళతో దర్శనమిచ్చిన గోదావరి జూన్ 29వ తేదీ సాయంత్రానికి 8.3 అడుగులకు చేరుకోగా శనివారం ఉదయం 6 గంటల సమయానికి 19.40 అడుగులకు చేరుకుంది. క్రమంగా పెరుగుతూ మధ్యాహ్నం 1 గంట సమయానికి 20.3 అడుగులకు చేరుకుంది. సాయంత్రం 4 గంటల వరకు అదే స్థాయిలో ప్రవహించిన గోదావరి నది 5 గంటలకు 20.1 అడుగుకు చేరి తగ్గుముఖం పట్టింది. సాయంత్రం 7 గంటల వరకు కూడా గోదావరి నీటిమట్టం అదేస్థాయిలో ప్రవహిస్తుంది. ఎగువన వర్షాలు మరలా ఎడతెరిపి లేకుండా కురిస్తే గోదావరి నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ అధికారులు అంచనా వేశారు. గోదావరి ఉధృతంగా ప్రవహించే లోపే నది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తుంది.








# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధానార్చకుడు కోటి రామస్వ రూప్ ఆచార్యులు ... శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.





# తాలిపేరుకు జలకళ

**చర్ల, జులై 5, ( ప్రభాతవార్త ) :**

తాలిపేరుకు ఎగువనున్న చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు తాలిపేరు చింతవాగు రోటెంతవాగుల నుండి తాలిపేరు జలాశయంలోకి వరదనీరు ఉధృతంగా వచ్చి చేరుతుంది.తాలిపేరు పూర్తిస్థాయి నీటిమట్టం 74మీటర్లు కాగా ప్రస్తుత నీటిమట్టం 71.74మీటర్లుగా నమోదైంది.ఎగువ ప్రాంతం నుండి ప్రాజెక్ట్ లోకి 2వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుండగా వచ్చిన నీటిని దిగువనున్న గోదావరిలోకి విడుదల చేస్తున్నారు.ఒకటి రెండురోజుల్లో పూర్తిస్థాయి నీటిమట్టాన్ని పూర్తిచేసుకొని తాలిపేరు నిండుకుండలా మారనుండి.తాలిపేరు జలాశయం జలకళను సంతరించుకున్న నేపథ్యంలో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# సమస్యల పరిష్కరించాలని రోడ్డెక్కిన ఏకలవ్య విద్యార్థులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం పరిధిలోని లక్ష్మీనగరం గ్రామం వద్ద ఉన్న ఏకలవ్య విద్యాలయ విద్యార్థులు పలు సమస్యలను పరిష్కరించాలంటూ శనివారం రోడెక్కారు. శనివారం ఉదయమే ఖాళీ బక్కెట్లు చేతపట్టుకుని లక్ష్మీనగరం గ్రామం నుంచి ములకపాడు వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ఏకలవ్య విద్యాలయంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, అధికారులు స్పందించాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ... విద్యాలయంలో సుమారు 200ల మంది విద్యార్థులు ఉండగా .. సరిపడా బాత్రూంలు లేక పలు ఇబ్బందులకు గురవుతున్నామని, రెండు రోజులుగా నీటి సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్న అధికారులు ఎవ్వరికి పట్టింపు లేదని, తక్షణమే ఏకలవ్యను ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఏకలవ్య పాఠశాల సిబ్బంది ర్యాలీ చేస్తున్న విద్యార్థుల వద్దకు వచ్చి సమస్యలను ఉన్నతాధికారులు తీసుకుని వెళ్తామని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చి నచ్చచెప్పి పాఠశాలకు తీసుకుని వెళ్ళారు.



# విత్తన సేకరణలో పోలవరం ప్రాథమిక పాఠశాలకు ప్రథమ బహుమతి

**బూర్గంపహాడ్, జూలై 6, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలోని పాఠశాలల్లో విత్తన సేకరణ పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ పోటీల్లో భాగంగా మండలంలోని మొరంపల్లి బంజర్ కాంప్లెక్స్ స్థాయి పాఠశాలలో జరిగిన విత్తన సేకరణ పోటీలో ఎంపీపీఎస్ పోలవరం పాఠశాల విద్యార్థులు విశేషంగా రాణించి మొదటి బహుమతి అందుకున్నారు.వారు సేకరించిన వివిధ రకాల స్థానిక విత్తనాల నాణ్యత,పరిమాణం,శ్రేణీకరణలో చూపిన ప్రతిభకు ఈ గౌరవం లభించింది.ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ ఆదినారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా ని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలుపాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీపాండవకృష్ణాభజన మండలి నూతన కమిటీ ఎన్నిక

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

శ్రీపాండవకృష్ణాభజన మండలి సమావేశం శుక్రవారం సాయంత్రం 6 గంటలకు మండల పరిధిలోని రేగుబల్లిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కొమరం దామోదర రావు సమక్షంలో జెట్టిరాణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటి ఎన్నుకోగా గౌరవ అధ్యక్షులుగా కొమరం దామోదరరావు,అధ్యక్షురాలిగా జెట్టి రాణి, ఉపాధ్యక్షులు జెక్కా సావిత్రమ్మ, ప్రధాన కార్యదర్శి వన్నాల మోనిక, సహాయకార్యదర్శులుగా కుమారి, సటగోపం జానకి, సంయుక్త కార్యదర్శిగా కాలువ వనజ, ప్రచార కార్యదర్శిగా వన్నాల ఆదిలక్ష్మి, కోశాధికారిగా బయ్యన విజయ కుమారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యాపితంగా ధర్మ పరిరక్షణ పేరిట రానున్న వినాయక చవితి ,దసరా పండుగల సందర్భంగా గ్రామాల్లో అక్కడి నిర్వాహుకుల పిలుపుల మేరకు భజన కార్యక్రమాలు చేపట్టాలని, కొత్త బృందాలను ఏర్పాటు కోసం కృషి చేయాలని, అలాగే ప్రతీ 2 సంవత్సరాలకు ఒకసారి నూతన కమిటీ ఏర్పాటు చేయాలని, వయసు పైబడ్డ కళాకారులకు ప్రభుత్వ ఫించన్ల కృషి జరపాలని తీర్మానించారు.



# నిషేధిత గంజాయి పట్టివేత

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం మీదుగా గంజాయి తరలిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... సూర్యాపేటకు చెందిన చందుపట్ల ప్రేమ్‌చంద్ అనే వ్యక్తి సీలేరు సరిహద్దు ప్రాంతంలో గంజాయి కొనుగోలు చేసి బస్సులో భద్రాచలం చేరుకుని, భద్రాచలం నుంచి సూర్యాపేటకు వెళ్ళే సమయంలో పట్టణ ఎస్సై రామకృష్ణ బృందం పెట్రోలింగ్ చేస్తుండగా పోలీసులను గమనించి పారిపోసాగారు. గమించిన ఎస్సై రామకృష్ణ పారిపోతున్న ప్రేమ్‌చంద్‌ను పట్టుకుని అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను పరిశీలించగా నిషేధిత గంజాయి లభ్యమైంది. వెంటనే అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీన పరుచుకోగా పట్టుబడిన గంజాయి 3 కేజీలు ఉందని, దీని విలువ రూ.1,50వేలు ఉంటుందని అంచనా వేశారు. ఈ మేరకు పట్టణ ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టేబుల్ టెన్నిస్ ఆధునిక రోబోట్ ప్రారంభం

**ఖమ్మం విద్యా విభాగం జూలై 5, ప్రభాత వార్త:**

ఖమ్మం పట్టణం సర్దార్ పటేల్ స్టేడియం లో టేబుల్ టెన్నిస్ ఆధునిక రోబోట్ ప్రారంభం టేబుల్ టెన్నిస్ ప్రాంగణము లో శనివారం అధునాతన రోబోట్ ను జిల్లా యువజన క్రీడ అధికారి తుంబూరి సునీల్ కుమార్ రెడ్డి, టేబుల్ టెన్నిస్ ఫెడరేషన్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు బాలసాని విజయ్ దాతలు పర్స ప్రసాద్ పర్స శశికళలు జిల్లా క్రీడా అధికారికి అందజేశారు. ఈ అదునాతన పరికరం ద్వారా టేబుల్ టెన్నిస్ క్రీడకు ఉన్నత భవిష్యత్తు గల క్రీడాకారులు తయారు చేయవచ్చునని ఇలాంటి పరికరాన్ని తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా ఖమ్మం సర్దార్ పటేల్ లో ఆవిష్కరించడం ఆనందంగా ఉందని జిల్లా క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి దాతలు పర్సా ఆదిత్య, వోలెటీ శ్రీరామ్ అంకితలను అభినందించారు. ఈ సందర్భంగా కోచ్ సాంబమూర్తి మాట్లాడుతూ దాదాపు లక్ష రూపాయల విలువగల ఈ పరికరం ద్వారా క్రీడాకారులు ఒక నిమిషానికి 120 బాల్స్ ఆడే సామర్థం





గలదని దీని ద్వారా అడ్వాన్స్ స్కిల్స్ నేర్చుకోవచ్చుని ఈ పరికరం తెలంగాణ రాష్ట్రంలో మన సర్దార్ పటేల్ స్టేడియంలో మాత్రమే ఆవిష్కరించడం జరిగిందని అన్నారు .దీనిని సద్వినియోగపరచుకొని ఉన్నత క్రీడాకారులుగా ఎదగాలని కోరారు. ఈ పరికరాన్ని అందించి న పర్స ఆదిత్య, ఓలేటి శ్రీరామ అంకితలకు అభినందనలు తెలిపారు కార్యక్రమంలో టేబుల్ టెన్నిస్ సీనియర్ క్రీడాకారులు గౌరవ అధ్యక్షులు డాక్టర్ జొన్నలగడ్డ శశికుమార్ ఫెడరేషన్ ఆఫ్ టేబుల్ టెన్నిస్ ఖమ్మం ఉపాధ్యక్షులు ఉప్పల్ రెడ్డి గారు, జాయింట్ సెక్రటరీలు రెడ్డి సాయి శివ, షేక్ మజాహార్, పరిటాల చలపతి, పిట్టల కామేశ్వరి అనుమోలు రాజేష్, పర్స పవన్, అనంతరెడ్డి, ఫెడరేషన్ ఆఫ్ టేబుల్ టెన్నిస్ లీగల్ అడ్వైజర్ తన్నీరు లలిత, గౌరిశెట్టి భవ్య చందు వసంత నవ్య నాయుడు,స్వాతి రెడ్డి, మోనిక ఉపేందర్, అజయ్ మనోహర్ సీనియర్ క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.




## నేడు కరిగిరి శ్రీ లక్ష్మి రంగనాధ క్షేత్రంలో తొలిఏకాదశి వేడుకలు

**-ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం**

**ఖమ్మం కల్చరల్ జూలై 5 ప్రభాతవార్త:**



ఖమ్మం రంగనాయకుల గుట్ట స్వయంభు కరిగిరి శ్రీ లక్ష్మి రంగనాధస్వామి వారి దేవస్థానము లో ఆదివారం తొలిఏకాదశి ( శయన ఏకాదశి ) సందర్భంగా తెల్లవారుజామున 5.30 గం.లకు ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం , అనంతరం సువర్ణపుష్పార్చన , ఉదయం 930 గం.లకు "సుదర్శన హోమము", మద్యాహ్నం 1200 గం.లకు మహా పూర్ణాహుతి జరుగును అని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరంగనాథస్వామి వారిని దర్శించుకొని స్వామి వారి అనుగ్రహం పొందగలరని ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు కోరారు .

# 13న జరిగే వికలాంగుల జిల్లా సదస్సును విజయవంతం చేయండి

**-జాతీయ మహిళా అధ్యక్షురాలు భవాని చౌదరి**

**ఖమ్మం జూలై 5, ప్రభాత వార్త:**

ఈనెల 13న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా సదస్సును విజయవంతం చేయాలని జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవన్లో నిర్వహించిన వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ముఖ్య కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నవారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులకు పింఛన్లు 6000 పెంచుతామని వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు గీతా కార్మికులు ఇతర సామాజిక పింఛన్లను అన్నింటిని నాలుగు వేలకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి ఏడాదిన్నర పాలన పూర్తయిన నేటి వరకు నేటికీ వికలాంగులు వృద్ధులు బీడీ కార్మికులు గీతా కార్మికులు వితంతువులకు పెంచుతామన్న పెన్షన్లను నేటికీ పెంచకుండా కాలయాపన చేస్తున్న తీరును నిరసిస్తూ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో హైదరాబాద్ కేంద్రంగా వృద్ధుల వితంతుల గీతా కార్మికుల బీడీ కార్మికుల వికలాంగుల పెన్షన్లు వెంటనే పెంచాలని ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు . ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబండ సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఖమ్మం జిల్లా ఇంచార్జ కందగట్ల విజయకుమార్ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేల పుల్లమ్మ సంగం రాష్ట్ర నాయకుడు పాలకీటి సీతారాములు



జిల్లా మహిళా అధ్యక్షురాలు వెక్కిరాల సుజాత కూసుమంచి మండల అధ్యక్షుడు మల్లికార్జున్ కూసుమంచి మండల గౌరవ అధ్యక్షులు ఉపేందర్ కొనిజర్ల మండల అధ్యక్షులు బానోతు సైదులు తిరుమలాయపాలెం మండల అధ్యక్షురాలు భారతి సంగం మహిళా నాయకురాలు సైదాబీ కారేపల్లి మండల అధ్యక్షురాలు నాజీ కొనిజర్ల మండల ఇన్చార్జ్ సత్యం సంగం రఘునాధపాలెం మండల నాయకులు బాబు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి అంజలి తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన గీతాంజలి విద్యార్థిని

**ఖమ్మం విద్యా విభాగం జూలై 5, ప్రభాత వార్త:**



ఖమ్మం పట్టణం శ్రీనివాస్ నగర్ లోని గీతాంజలి పాఠశాలకు చెందిన డి. బిందుప్రియ బాసర ట్రిపుల్ ఐ టిలో సీటు సాధించారు. ఆర్ జెయు కేటి ఫలితాల్లో డి. బిందు ప్రియ ఎంపికయ్యారు. ఆరేళ్ల ఇంటర్మీడియట్ కోర్సు లో భాగంగా పీయూసీ ప్రథమ సంవత్స రంలో చేరేందుకు పదో తరగతి మార్కుల ఆధారంగా ఎంపిక చేశారు. ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో బిందుప్రియ కు 590 మార్కులు లభించాయి. ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన బిందుప్రియను పాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు, డైరెక్టర్లు టి.పద్మ,టి. అరుణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# బెస్ట్ అవలైబుల్ పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీకై విద్యార్థుల ఎంపిక పూర్తి

**-ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశం కొరకు గత నెలలో 20వ తేదీన జరిగిన లక్కీ డ్రాలో బాలికల జనరల్ కేటగిరీలో ఎంపికైన విద్యార్థిని, వెయిటింగ్ లిస్టులో ఉన్న విద్యార్థినిలు జాయిన్ కాకపోవడంతో మరల లక్కీ డ్రా ద్వారా సెలెక్ట్ చేయడం జరిగిందని ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి అన్నారు. శనివారం ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అధికారిక పనులపై వెళ్ళినందున ఆయన ఆదేశాల





మేరకు ఐటీడీఏ సమావేశం మందిరంలో కమిటీ సభ్యులు, తల్లిదండ్రుల సమక్షంలో జనరల్ కేటగిరీలో లంబాడా తెగకు చెందిన బాలికల 32 మంది దరఖాస్తులను లక్కీ డ్రా ద్వారా తీయగా కొనిజర్ల మండలం అమ్మపాలెంకు చెందిన బానోత్ హిమవర్ధిని సెలెక్ట్ అయిందని, వెయిటింగ్ లిస్టులో ఏంకూర్ మండలం సూర్య తండాకు చెందిన భూక్య షర్మిల, ఖమ్మం అర్బన్ శ్రీనివాస నగర్ కు చెందిన భానోత్ సాహిత్య ఎంపికయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏటీడీవో అశోక్ కుమార్, ఏవో నారాయణరెడ్డి, ఏ సి ఎం ఓ రాములు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది రాంబాబు, రాజేందర్, నరసింహారావు, శ్రీనివాసరావు, ధనుష్, విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల ప్రణాళిక - స్వచ్ఛత పై అవగాహన

**ఖమ్మం కార్పొరేషన్ జూలై 5 ప్రభాత వార్త:**



ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, శనివారం అంబేద్కర్ జూనియర్ కాలేజీలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త వేరు వేరు చేయడం ఎంత ముఖ్యమో వివరించడమేకాకుండా, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే భయంకర పరిణామాలు గురించి అవగాహన కల్పించబడింది. విద్యార్థులు చురుకుగా పాల్గొని స్వచ్ఛతపై ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ గారు, కాలేజీ ప్రిన్సిపల్ గారు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్, కాలేజీ అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### - మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకుల పిలుపు



మణుగూరు, ప్రభాతవార్త, జూలై 05 :

ఈ నెల 9న జరిగే ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని మణుగూరు ఏరియా జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం కేసీహెచ్‌పీ, ఏరియా వర్క్‌షాప్ గేట్‌మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వం తీసుకువచ్చే నాలుగు లేబర్‌కోడ్ విధానాల వలన ప్రతికార్మికుడు 12గంటలు పనిచేసే విధానం ఉంటుందని, సమ్మెచేసే హక్కు కూడా కార్మికులు కోల్పోతారని అన్నారు. అన్నింటినీ వ్యతిరేకిస్తూ ఈ నెల 9న తలపెట్టిన సమ్మెలో సింగరేణి కార్మికవర్గం భాగస్వాములై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, అబ్దుల్‌రవూఫ్, నాగెల్లి వెంకటేశ్వర్లు, వి.వెంకటరత్నం, బ్రహ్మాచారి, ఎంవీ.రామనర్సయ్య, ముఖేష్‌కుమార్, ఇమ్రాన్, కళ్యాణ్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, వేర్పుల జాన్ తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవన్ని ఘనంగా నిర్వహించాలి

### - ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు మాదిగ



పినపాక ప్రభాతవార్త, జులై 5:

మాదిగ అమరులను స్మరించుకొని ప్రతి గ్రామంలో జులై 7 ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లెపోగు వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు.మండల పరిధిలోని ఎల్చిరెడ్డిపల్లి, జానంపేట గ్రామంలో అయన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకష్ణ మాదిగ నేతత్వంలో ఎమ్మార్పీఎస్ చేసిన 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో విజయం సాధించిందన్నారు.ఈ నేపథ్యంలో జులై 7న రాబోతున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఊరూరా పండుగల పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేసి సంబరాలు నిర్వహించుకోవాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు సంక్రమించిన 9 రిజర్వేషన్లను ఉపయోగించుకొని విద్యా,ఉద్యోగ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చోట్ల ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధవీకరణ పత్రాలు ఇవ్వకుండా మాదిగలను ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారం కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వరికిల్ల వీర్రాజు మాదిగ, గ్రామ నాయకులు, వరికిళ్ల లాలయ్య మాదిగ,వరికిల్ల కృష్ణ మాదిగ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీహరిని కలిసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 05 :



రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖామంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరిని హైదరాబాద్‌లో శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిశారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధి కోసం తయారుచేసిన ప్రతిపాధనలు మంత్రి శ్రీహరికి అందజేసినట్లు ఎమ్మెల్యే పాయం తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలి

### - సీపీఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 05 :



మణుగూరు మున్సిపాలిటీలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన శనివారం పట్టణంలోని హమాలీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు పట్టణంలో ప్రధానసమస్యలైన వాగులపూడికతీత పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. అంతర్గతరోడ్లు, సైడ్‌డ్రైన్లు శుభ్రం చేయాలన్నారు. ప్రతివార్డులో చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించి బ్లీచింగ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో కొడిశాల రాములు, శ్రీను, సాంబయ్య, అంజి, కిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

### - సహకార సంఘం చైర్మన్ రవి శేఖర్ వర్మ



పినపాక ప్రభాతవార్త, జులై 5:

అంతర్జాతీయ సహకార దినోత్సవన్ని శనివారం సంఘ చైర్మన్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా సంఘ కార్యాలయ ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సీఈఓ సునీల్,డిసిసిబి మేనేజర్ సీతారాములు , సంఘ డైరెక్టర్ గునిగంటి సమ్మయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

కరకగూడెం, ప్రభాతవార్త:



మండలంలోని చిరుమళ్ళ గ్రామంలో మహా జననేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ కరకగూడెం మండల ఇన్చార్జి బోయిళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బోయిళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. మహా జననేత మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 7వ తేదీన సోమవారం నాడు ఎమ్మార్పీఎస్31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ పతాక ఆవిష్కరణ, మంద కృష్ణ మాది జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. మందకృష్ణ మాదిగ ఏ పిలుపు ఇచ్చిన ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఇల్లందుల సత్యం మాదిగ, ఉపాధ్యక్షులుగా ఇల్లందుల కృష్ణ మాదిగ,కార్యదర్శి ఇల్లందుల యేసు మాదిగ, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల నరేష్ మాదిగ, సహాయ కార్యదర్శి వెంకటేష్ మాదిగ, ట్రెజరర్ ఇల్లందుల సమ్మయ్య మాదిగ,కమిటీ సభ్యులు సోమిడి వినోద్ మాదిగ, ఇల్లందుల శ్రీను మాదిగ, ఇల్లందులో నరసయ్య మాదిగ,ఇల్లందుల అర్జున్ మాదిగ,ఇల్లందుల సుకుమార్ మాదిగ,ఇల్లందుల సంతోష్ మాదిగ లను ఎన్నుకోవడం జరిగింది.

## సంఘవిద్రోహశక్తులకు సహాయం చేయవద్దు

### - మణుగూరు సీఐ పాటి నాగబాబు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 05 :

ప్రజలెవ్వరూ కూడా సంఘవిద్రోహశక్తులకు ఎటువంటి సహాయం చేయవద్దని మణుగూరు సీఐ పాటి నాగబాబు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామం సర్వాయిగుంపులో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొత్తవ్యక్తులు ఎవరైనా గ్రామంలోకి వస్తే వారి సమాచారం వెంటనే తెలియజేయాలన్నారు. ఏసమస్య వచ్చినా మణుగూరు పోలీసులు అండగా ఉంటారని, పూర్తిసహాయసహకారాలు అందజేస్తారని అన్నారు. సంఘవిద్రోహశక్తులకు, నక్సలైట్లకు ఎటువంటి నిత్యావసర వస్తువులు అందజేయవద్దన్నారు. వారిని చూసి కూడా భయభ్రాంతులకు గురికావద్దని, ఎటువంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలియజేయాలన్నారు. తొలుత గ్రామంలో కార్డెన్‌సేర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అరకొర వసతులతో అందని వైద్యం

### - పీహెచ్సీని సీహెచ్సీగా మార్చాలి ఐద్వా



**కారేపల్లి జులై 5 ప్రభాతవార్త :** కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అరకొర వసతులతో పేదలకు సరైన వైద్యం అందటం లేదని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఐద్వా ఆధ్వర్యంలో కారేపల్లి పీహెచ్సీలో వసతులపై సర్వే నిర్వహించారు. పీహెచ్సీలో అందుతున్న సేవలు, మందులు వివరాలను సేకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 60 వేల జనాభా ఉన్న ఏజెన్సీ మండలంలోని పల్లె దావాఖానాలో వైద్యుల కొరత, మందుల కొరత పీడిస్తుందన్నారు. రోగనిర్ధారణ పరీక్షల టెస్టుల ల్యాబ్ అన్ని జబ్బులకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. రోజుకు 200 మంది ఆవుట్ పేషంట్లు వస్తున్న కారేపల్లి పీహెచ్సీని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చి 50 పడకలతో 24 గంటల వైద్య సేవలు అందించాలని, మహిళ వైద్యురాలను నియమించాలి వారు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన మాణిక్యారం చీమలపాడు ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి మారుమూ ల గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించాలన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. కారేపల్లి పీహెచ్సీలో మంచినీరు, మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఐద్వా సర్వేలో వెలుగులోకి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేయబోతున్నట్లు తెలిపారు, ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు జూపల్లి లక్ష్మి, కేశగాని నీలిమ, పాయం వరలక్ష్మి, గురవమ్మ. సరోజిని, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, జులై 5, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని శనివారం మండలంలోని పూబెల్లి, దండగుండాల గ్రామాలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులను పూర్తి నాణ్యతతో నిర్మించాలని సూచించారు. ఇండ్ల పనులలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. నియోజకవర్గంలో 3,500 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం రైతులు మొక్కజొన్న విత్తనాలు వేస్తుంటే వారితో కలిసి విత్తనాలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపిపి మండల రాము, యంపిటిసి చిరంజీవి, మాజీ యంపిపి మోకాళ్ళ వెంకటమ్మ, మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, నాయకులు తాటి బిక్షం, డి.శివ, జోగా శ్రీకాంత్, బండి ఆనంద్, చీమల బక్కయ్య, హౌసింగ్ ఏఈ, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## వాల్ పోస్టర్ ఆవిష్కరణ దృశ్యం

### - సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**ఇల్లందు, అర్బన్, జులై 5, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కనీసవేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ పరిష్కారానికి జులై 9న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఇఫ్ట్ ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. శనివారం ఇల్లెందు మండల పరిధిలోని సుభాష్ నగర్,బొజ్జాయిగూడెం,బాలాజీనగర్,సుదిమల్ల, ధనియాలపాడు, ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీలలో ఐఎఫ్టియు జాతీయ కమిటీ ముద్రించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించి విస్తృతంగా ప్రచార నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దిన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని,కనీసవేతనం నెలకు 26వేల రూపాయలు చెల్లించాలని,పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.జూలై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు రావూరి ఉపేందర్ రావు,తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు రామళ్ల మోహన్ రావు,మండల అధ్యక్ష,కార్యదర్శులు రామిశెట్టి నరసింహారావు, తొగర సామెల్ నాయకులు కారంగుల కిరణ్, సిహెచ్. వెంకటేశ్వర్లు, బానోత్ కిషోర్, టీ.సుమలత, వీరబాబు రంజిత్, రామకృష్ణ, కుంజ శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## కక్షీ దారుల సంతృప్తే న్యాయవాదులకు సంతోషదాయకం....

### - ఐఏఎల్ స్టడీ సర్కిల్ లో మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్...

**మధిర ప్రభాత వార్త జులై 5:**

కక్షీ దారుల సంతృప్తే న్యాయవాదులకు సంతోషదాయకంగా ఉండాలని హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ బి . చంద్రకుమార్ న్యాయవాదులకు పిలుపునిచ్చారు...మధిర లోని రీక్రియేషన్ క్లబ్ లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్ (ఐ ఏ ఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవాదుల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్, ప్రొఫెషనల్ ఎథిక్స్ అను అంశాలపై ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో న్యాయవాదులు ఫీజులే ప్రధానంగా పనిచేస్తున్నట్లు కనిపిస్తుందని దానికంటే క్లైంట్ ముఖం మీద కనపడే సంతృప్తే పది రెట్ల ఫీజు తో సమానమన్నారు. ప్రస్తుతం న్యాయం కాస్ట్లీ గా మారిందని సామాన్యుడు సుప్రీంకోర్టు మెట్లెక్కే పరిస్థితి లేదన్నారు... ప్రజాస్వామ్యంలో శాసన సభ, న్యాయవ్యవస్థ ,కార్యనిర్వహక శాఖలలో ఎవరి పాత్ర వారికే ఉంటుందని ఒకరి పాత్రలోకి మరొకరు చొచ్చుకపోకూడదన్నారు శాసన సభ లో ఆమోదం పొంది వచ్చే చట్టాలు ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలని లేని యెడల ప్రజల నుంచి తిరుగుబాటు వస్తుందన్నా. రాజ్యాంగంలో సూత్రాలను శాసనసభలో చేసే చట్టాలు పుల్లంగించినప్పుడు న్యాయ వ్యవస్థ కచ్చితంగా న్యాయ సమీక్ష చేయాల్సిందేనన్నారు. న్యాయ సమీక్ష అధికారం కోర్టులకు లేనప్పుడు న్యాయ వ్యవస్థ రూపం ప్రజాస్వామ్యంలో కనుమరుగైపోతుందన్నారు. కంప్యూటర్ కాలంలో కూడా భారతదేశంలోని ప్రజలు కోర్టులపై నమ్మకాన్ని పోగొట్టుకోలేదని కొన్ని సందర్భాలలో నిరూపన అయిందన్నారు. ఎప్పుడైతే శాసన కార్యనిర్వాహక శాఖలు న్యాయవ్యవస్థలోకి చొచ్చుక వచ్చి ప్రభావితం చేయాలని చూస్తాయో అప్పుడు ఆ మూడిటి మధ్య ఉన్న సంబంధం తెగిపోతుందన్నారు. న్యాయ వ్యవస్థకు విలువలకు విడదీయరాని బంధం ఉందని నిజాయితీ ,విలువలకు కట్టుబడి ఉన్న వ్యక్తులను న్యాయవ్యవస్థ నెత్తిన పెట్టుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. గతంతో పోల్చితే ప్రస్తుతం యువతరం న్యాయవిద్యను చదవటానికి ముందుకు రావటం హర్షించదగ్గ విషయమన్నారు. ఎంతమంది యువ న్యాయవాదులు న్యాయవృత్తిలోకి వస్తే అంత త్వరగా కేసులు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మానవ సంబంధాలు, విలువలు క్రమేణ దూరమవుతున్న ఈ రోజుల్లో న్యాయవాదులు ఉన్నత విలువలతో అందరికీ స్ఫూర్తిని ఇవ్వాలన్నారు . వివాహ బంధాలను తెలుగింపులు అంశాలు కోర్టులో కేసులు ఎక్కువ ఉండటం దేశానికి మంచిది కాదన్నారు. తద్వారా వివాహ వ్యవస్థ నాశనమై భారతదేశ సారూప్యత దెబ్బతింటుందన్నారు. న్యాయవాదులకు ప్రజాసంధాలు అవసరమన్నారు. సమాజ అభివృద్ధికి చట్టం తోడ్పడుతుందని న్యాయవాదులు బంధుమిత్రులతో సత్సంబంధాలు కొనసాగించాలని, పేదల నివసించే ప్రాంతాలకు వెళ్లి వారికి న్యాయ పరిజ్ఞానాన్ని కల్పించాలని, కార్మికులకు వారి హక్కుల గురించి తెలియజేయాలన్నారు. కాస్ ఎగ్జామినేషన్ గురించి మాట్లాడుతూ డిఫెన్స్ లాయర్ ఒక పరిశోధకుడిగా న్యాయపరమైన అన్ని విషయాలు తెలిసి ఉండేలా కేసులను అధ్యయనం చేయాలన్నారు. కేసుల పరిష్కారానికి రాజీనే సరైన మార్గం అన్నారు. తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్దన్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ కోసం చట్టం తీసుకురావాల్సిందేనన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ తో పాటు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, బార్ కౌన్సిల్ పై ఉందన్నారు. వృత్తిలో న్యాయవాదుల మెలుకులు తెలపటానికి, నైపుణ్యతను పెంచడానికి శిక్షణా తరగతులను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. న్యాయవాదుల హక్కుల కొరకు కౌన్సిల్లో ప్రస్తావిస్తామన్నారు. సీనియర్ మామిడి హనుమంతరావు మాట్లాడుతూ నూతనంగా మారిన చట్టాలైన భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023, భారతీయ న్యాయ సంహిత 2023 , భారతీయ సాక్ష్య అధికారనియం 2023 చట్టాల వలన నేరస్తులు తప్పించుకునే అవకాశం లేదన్నారు. ఈ చట్టాలు పోలీసులకు ఎక్కువగా ఉపయోగపడే అవకాశాలున్నాయన్నారు. పోలీసులు ఒకవేళ మరో దృష్టి కోణంతో ఆలోచిస్తే సామాన్యుడికి ఈ చట్టాల వల్ల నష్టం చేకూరుస్తుంది అన్నారు. టెక్నాలజీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎలక్ట్రానిక్ సాక్షాలను కూడా ప్రధాన సాక్షాలుగా గుర్తించే కారణంగా నేరస్తులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోలేరన్నారు . శిక్షణా తరగతులకు ప్రారంభానికి ముందు మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వేముల దీప్తిని ఐ ఏ ఎల్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై ఉదయ భాస్కర్, సహాయ కార్యదర్శి పి. పట్టాభి, సీనియర్ నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వరావు ,ఐఏఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ లతీఫ్ ఒరుగంటి శేషగిరిరావు,కొత్తగూడెం జిల్లా కార్యదర్శి భాగం మాధవరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు పారుపల్లి అమర్ చంద్, రాష్ట్ర నాయకులు కోటం రాజు, మునిగడప వెంకటేశ్వర్లు ఖమ్మం బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ శాంత కుమారి, ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షులు తెల్లప్రోలు వెంకటరావు,కావూరి రమేష్, షేక్ ఇమావళి,నెల్లూరి రవికుమార్, గంధం శ్రీనివాసరావు మహిళా కార్యదర్శిలు షేక్ నస్రీన్,అరుణ, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోజెండ్ల పుల్లారావు, జింకల రమేష్, ఐఏఎల్ ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ, ఈ . సతీష్, కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.







### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నా ఫోన్ డేటాను దొంగిలించిన వారిపై చర్యలు తీసుకోవాలి..



**ఇల్లందుటౌన్, జులై 5, ప్రభాతవార్త:**

జూన్ 30వ తేదీన సింగరేణి వీధుల్లో ఉన్న తన సెల్ ఫోన్ డేటాను దొంగిలించిన వారిపై చర్యలు తీసుకోని తనకు న్యాయం చేయాలని ఎస్ అండ్ పీసీ గార్డు లింగాల జగన్నాథం అధికారులను కోరారు. శనివారం స్థానిక జెకె కాలనీలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన చేశారు. ఈ సందర్బంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19, 20లను సింగరేణి విజిలెన్స్ అధికారులు తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. జూన్ 30న విధుల్లో ఉన్న తన వద్దకు సింగరేణి విజిలెన్స్ విభాగానికి చెందిన వారితో పాటు ఇల్లందు ఎస్ఎస్ఓ లు కలిసి వచ్చి నా సెల్ ఫోన్ లాక్కొని నా పర్సనల్ డేటాను దొంగిలించినట్లు తెలిపారు. ఈ విషయంపై ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇల్లందు ఎస్ఐ తనను, విజిలెన్స్ విభాగానికి చెందిన వారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి మాట్లాడడం జరిగిందని, తన ఫిర్యాదు పై ఇల్లందు జియం ఫార్వర్డ్ చేస్తేనే కేసు నమోదు చేస్తానని అన్నారన్నారు. సింగరేణి విజిలెన్స్ విభాగం వారు కేంద్ర హోంశాఖ నిబంధనలు పాటించడం లేదని, నా ప్రమేయం లేకుండా నా సెల్ ఫోన్ లో డేటాను దొంగిలించి నా స్వేచ్ఛకు భంగం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఏమి తప్పు చేశానని ప్రశ్నించారు. వాస్తవానికి విజిలెన్స్ విభాగం వారు వస్తే ఎవరికి సమాచారం ఇవ్వరని, ఇల్లందు ఎస్ఎస్ఓ ను తీసుకొని రావటం ఏమిటని ప్రశ్నించారు. సింగరేణి క్వార్టర్స్ లలో దొంగతనాలు జరిగితే ఏరియా జియం సంతకం పెడితేనే కేసులు నమోదు చేస్తున్నారా అని ప్రశ్నించారు. పోలీసులు మాత్రం తన డేటా దొంగిలించిన ఒకరిపైనే కేసు నమోదు చేస్తానని, అది కూడా జిఎం ఫార్వర్డ్ చేయాలని సూచించారన్నారు. ఈ ఘటనపై కేంద్ర మానవ హక్కుల కమిషన్, జాతీయ మాదిగ కమీషన్, కేంద్ర విజిలెన్స్ విభాగం, రాష్ట్ర డిజిపి, ఐజిలకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి విధుల్లో ఉన్న ఉద్యోగి సెల్ ఫోన్ చెక్ చేసే అధికారం వారికి ఉందని ఎదో ఒక సర్క్యులర్ తీసుకురావడం జరిగిందన్నారు. తన సెల్ ఫోన్ లో పర్సనల్ డేటాను దొంగిలించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.

## ఇల్లందు మండల స్థాయి విత్తన సేకరణ ఛాలెంజ్‌లో ముత్తారపుకట్ట పాఠశాలకు మొదటి స్థానం

**ఇల్లందు టౌన్, జులై 5, ప్రభాతవార్త:**

ఇల్లందు మండల కేంద్రంలోని జేబీఎస్ పాఠశాలలో నిర్వహితమైన మండల స్థాయి విత్తన సేకరణ ఛాలెంజ్‌లో ఎంపీపీఎస్ ముత్తారపుకట్ట పాఠశాల మొదటి స్థానం సాధించింది. ఏడు పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీలో ముత్తారపుకట్ట పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంయుక్తంగా అత్యధిక అటవీ మొక్కల విత్తనాలు సేకరించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎం ఈ ఓ ఉమాశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా జేబీఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లలిత, ముత్తారపుకట్ట పాఠశాల ఉపాధ్యాయులు కబ్బాకుల రవి, అరెం రవికుమార్‌లను అభినందించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వ్యర్థాలకు కొత్తరూపు అభినందనీయం

**అశ్వారావుపేట రూరల్, జ్యూలై 5 ప్రభాతవార్త:**




ఔత్సాహిక మహిళలు తమ నైపుణ్యతతో వ్యర్థాలకు కొత్తరూపు తీసుకురావడం అభినందనీయమని వ్యవసాయ సహాయ సంచాలకులు రవికుమార్ పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ విశ్వ విద్యాలయం, కొబ్బరి అభివృద్ధి బోర్డు, విజయవాడ కేంద్రం సంయుక్తంగా కొబ్బరి హస్తకళ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా మహిళలకు ఇచ్చిన శిక్షణ శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎడిఎ మాట్లాడుతూ నిరుద్యోగ మహిళలు, యువతి యువకులు ఎంతో ఆసక్తిగా కొబ్బరి చిప్పలతో తయారు చేసినటువంటి అలంకరణ వస్తువులను చూసి సంతోషిస్తూ వ్యర్థాలకు అర్థాన్ని ఇచ్చారని అన్నారు. ఔత్సాహిక యువత ఇటువంటి నైపుణ్యాలను నేర్చుకొని స్వయంగా ఎదగాలని, ఇప్పుడు మార్కెట్‌లో ఇటువంటి నూతన వస్తువులకు, పర్యావరణ మేలు కల్పించే ఇటువంటి ఆలోచన ఎంతో అభినందనీయం అన్నారు. అనంతరం ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కొబ్బరి చిప్పల నుండి వచ్చేటువంటి వ్యర్థాలను వృథా చేయకుండా వాటికి విలువ



జోడిరచి అందమైన పూల కుండీలు, టీ కప్స్, కిడ్డీ బ్యాంక్స్, ఇయర్ రింగ్స్, జడ క్లిప్పులు, టీ స్పూన్స్, మ్యూజికల్ ఇంస్ట్రుమెంట్స్, ఫోటో ఫ్రేమ్, కుంకుమ భరిణలు, తాబేలు బొమ్మ, చిన్న పిల్లలకు ఆట బొమ్మలు, మొద్కలెనవి తయారుచేసిన శిక్షకులందరికీ అభినందనలు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను ఇక్కడ శిక్షణ పొందిన ట్రైనీలు అందరు భవిష్యత్తులో ఒక గ్రూపు గా అయ్యి ఇలాంటి వాటిని కొత్తగా తయారు చేసె పరిశ్రమ స్థాపించే స్థాయిక ఎదగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బీహారు నుండి వచ్చిన మాస్టర్ ట్రైనర్ శ్రీనికుంజ, కళాశాల ప్రొఫెసర్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేటలో జ్యూలై 7న ఐటిడిఎ గిరిజన ప్రజావాణీ దర్బార్

**అశ్వారావుపేట రూరల్, జ్యూలై 5 ప్రభాతవార్త:**

మారుమూల ప్రాంతంలోని ఆదివాసి గిరిజన కుటుంబాల సౌకర్యార్థం అశ్వారావుపేట ఎంపిడిఓ కార్యాలయంలో ఈనెల 7 సోమవారం నాడు గిరిజన ప్రజావాణి దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్ ఓ ప్రకటనలో తెలిపారు. కావున సంబంధిత శాఖల అధికారులు, యూనిట్ అధికారులు పూర్తి నివేదికలతో సోమవారం ఉదయం 10 గంటల వరకు అశ్వారావుపేట ఎంపీడీవో కార్యాలయానికి తప్పకుండా హాజరు కావాలని ఆయన సూచించారు. అలాగే అనుబంధ మండల్కాలెన దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాలలోని మారుమూల ప్రాంతం లోని గ్రామాల ఆదివాసి గిరిజన కుటుంబాలు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకొవడానికి తప్పకుండా గిరిజన ప్రజావాణిలో తమ సమస్యలు విన్నవించుకోవాలనీ అన్నారు. అదే విధంగా అశ్వారావుపేట అనుబంధ మండలాల తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, ఇతర శాఖల అధికారులు తమ మండలం పరిధిలోని ఆదివాసి గిరిజనులను గిరి ప్రజావాణికి వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

# ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**అశ్వారావుపేట రూరల్, జ్యూలై 5 ప్రభాతవార్త:**

ప్రజలందరూ ఈ ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ సూచించారు. శనివారం మండల పరిధిలోని తిరుమలకుంట రైతువేదిక వద్ద ఐటిడిఎ సహకారంతో ప్రజలకు ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజనకు18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు ఉన్న వ్యక్తులు అర్హులని, ఒక సంవత్సరం కాలం ప్రీమియం రూ.436లు ఉంటుందని, ఏదైనా కారణం చేత మరణించిన వ్యక్తుల కుటుంబాలకు రూ.2 లక్షల జీవిత భీమా ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజనకు 18 నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సున్న వ్యక్తులు అర్హులని, ఒక సంవత్సరం కాలం ప్రీమియం రూ.20 రూపాయలు ఉంటుందని



ప్రమాదవశాత్తు మరణం లేదా వైకల్యం సంభవించినప్పుడు భీమా చేసిన వ్యక్తికి లేదా అతని కుటుంబానికి రూ.2 లక్షలు, పాక్షిక వైకల్యానికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వరరావు, సీసీ సత్యనారాయణ, గ్రామ సెక్రటరీ కార్తీక్, బ్యాంకు మిత్ర వెంకట మహాలక్ష్మిలు తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చకాయల అచ్చమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**కామేపల్లి, జూలై 5 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రామానికి చెందిన కామేపల్లి సొసైటీ అధ్యక్షులు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,వీర నారాయణ మాతృమూర్తి పు చ్చకాయల అచ్చమ్మ ఇటీవల మృతి చెందారు.శనివారం నిర్వహించిన సంతాప సభకు ఇల్లదు ఎమ్మెల్యే కోరం కనక య్య హాజరయ్యారు.అచ్చమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అచ్చమ్మ మృతి తీరనిలోటు అని పేర్కొ న్నారు.వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పు వ్వాల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారా యణ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకు లు రామ్



రెడ్డి కృష్ణారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,మండల కాంగ్రె స్ అధ్యక్షులు గింజల నరసిం హారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయ ణ, వైస్ ప్రెసిడెంట్ రెడబోతు గోపి రెడ్డి,మాజీ ఎంపీటీసీలు నల్ల మోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,మాజీ ఎంపీపీ లు జరపల లక్ష్మణ్, మాలోతు సరిరామ్ నాయక్,కొండాయి గూడెం సొసైటీ అధ్యక్షులు ధనియాకుల హనుమంత రావు,కాంగ్రెస్ నాయకులు మద్దిని నరసింహారావు, నల్లమోతు వెంకట నరసయ్య, ఏపూరి మల్లికార్జునరావు, రాజకీయ పక్షాల నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పుచ్చకాయల కృష్ణ యాదవ్, పుచ్చకాయల వెంకటకృష్ణ, పుచ్చకాయల సత్యనారాయ ణ,పుచ్చకాయల కోటయ్య, అంగడాల నరేష్,గుండపిన్ని వెంకటరమణ, పుచ్చకాయల కోటయ్య,హట్కర్ శంకర్, జరపల రాజేష్, రవీందర్, అజ్మీర రాందాస్, కొర్ర రాములు ,అజ్మీర అర్జున్ దేవేండ్ల రామకృష్ణ,దొడ్ల వేణు ,గుగులోత్ గోపి, బోడ రాజేష్, గుండ్ల రమేష్, బానోత్ నరసిం హ నాయక్, శీలం పుల్లయ్య తదితరులు పాల్గొని అచ్చ మ్మ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించా రు.

# అశ్వారావుపేట వార్త

## బంద్ విజయవంతం



**దమ్మపేట రూరల్, జూలై 5 ప్రభాతవార్త :**

దమ్మ పేట బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంకు నిర్మాణం వద్దు బస్టాండ్ కావాలని దమ్మపేట బస్టాండ్ సాధన కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన పట్టణ బంద్ విజయవంతమైంది. బస్టాండ్ లో పెట్రోల్ బంకు కు వ్యతిరేకంగా శనివారం వాణిజ్య, వ్యాపార, ప్రైవేట్ విద్యాసంస్థలు, గ్రామ ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. పెట్రోల్ బంకు కు వ్యతిరేకంగా మద్దతును తెలియజేశారు.ఈ సందర్భంగా దమ్మపేట బస్టాండ్ సాధన కార్యాచరణ కమిటీ సభ్యులు, అన్ని సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ సర్వీస్ నడుపుతూ బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టి అన్యాక్రాంతం చేయాలని చూడడం దుర్మార్గమని వెంటనే అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బస్టాండ్ లో పెట్రోల్ బంకు నిర్మాణాన్ని అడ్డుకొని బస్టాండ్ ను అభివృద్ధి చేసి సత్తుపల్లి నుండి బస్ సర్వీసులను దమ్మపేట వరకు నడపాలనాని కోరారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఆర్టీసీ బంకు నిర్మాణం చేపడితే ఉద్యమ కార్యచరణ ప్రకటించి మరింత ఉదృతంగా ఉద్యమాన్ని చేపడతామని మండల ప్రజలందరూ ఈ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారని ఆర్టీసీ వారు వెంటనే బంకు నిర్మాణాన్ని ఆపి బస్టాండ్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు డిమాండ్ చేశారు.

## ట్రిపుల్ ఐటికి ఆరుగురు విద్యార్థులు ఎంపిక



**అశ్వారావుపేట రూరల్, జ్యూలై 5 ప్రభాతవార్త:**

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ట్రిపుల్ఐటికి ఎంపిక కాబడ్డారు. వీరిలో ఐదుగురు బాసర ట్రిపుల్ ఐటికి, ఒక విద్యార్థి మహబూబ్ నగర్ ట్రిపుల్ ఐటికి ఎంపిక కావడం జరిగింది. ఈ మేరకు బాసర ట్రిపుల్ ఐటి పరిపాలనాధికారి శుక్రవారం విడుదల చేసిన జాబితాలో అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గుంజ శాంతి, కొండపల్లి కీర్తిశ్రీ, మదరబోయిన ఊహ, గుజ్జుల శైలజ, ఏనుగుల అఖిల నల్లబోతుల విజయలక్ష్మిలు ఉన్నారు. వీరు 5సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బిటెక్ ప్రోగ్రాం కు ఎంపిక అయినట్లు ధృవీకరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత తెలిపారు. ఇష్టపడి చదివితే అనుకున్నది సాధించవచ్చునని విద్యార్థినిలు నిరూపించారని వారిని తీర్చిదిద్దుటలో శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు ఆమె అభినందనలు తెలిపారు. ఒకేపాఠశాలనుండి ఇంతమంది ఉన్నత స్థాయి చదువులకోసం ట్రిపుల్ ఐ.టి కు ఎంపిక కావడం పాఠశాల ఉపాధ్యాయుల బోధనకు, వారిని సమన్వయపర్చడంలో ప్రధానోపాధ్యాయురాలు హరిత కృషికి నిదర్శనమని తల్లిదండ్రులు హర్షంవ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఉపాధ్యయులు విద్యార్థినిలను అభినందించారు.

# ప్రభుత్వం ఎరువుల కొరత లేకుండా అందించాలి: ఖాసిం

**కొణిజర్ల జూలై 05 (ప్రభాతవార్త):**

ప్రభుత్వం రైతులకు అవసరమైన ఎరువులను కొరత లేకుండా అందించి ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా నాయకులు ఎస్.కె ఖాసిం ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో శనివారం కోరినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో డిఏపి, యూరియా వంటి ప్రధాన ఎరువులు లభ్యం కాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వరుణుడు ముందస్తుగా కరుణ చూపడంతో పత్తి, ఇతర పంటల సాగు పనులు వేగంగా ప్రారంభమయ్యాయి. కానీ అవసరమైన ఎరువులు మార్కెట్లో అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.రైతులు ఎన్నో ఆశలతో వేసిన పంటలకు ఎరువుల కొరత దాపరించడంతో వారి ఆశలు తారుమారయ్యే పరిస్థితి లేక పోలేదు. మరోపక్క డీలర్ల వద్ద డిఏపి, యూరియా లాంటి ప్రాథమిక ఎరువులే లేవు. రైతులు షాపుల చుట్టూ తిరిగినా, వారికి సరైన సమాధానం లభించడం లేదని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎరువులు అందించేది లేక జిల్లా వ్యవసాయ అధికారులతో రైతులకు మీరు పండించే పంటలకు ఈ ఎరువు వేయొద్దు. ఆ ఎరువు ఆ పంట కు వేయవద్దని సాకులు చెబుతుందని, ఇలా ఎరువులు అందించలేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అబద్ధ ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులకు కావాల్సిన నాణ్యమైన కాంప్లెక్స్ ఎరువులు లభించకపోవడం వల్ల పంటల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఇది దిగుబడులపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వర్షాకాలంలో ఎరువుల అవసరం అత్యంత కీలకం. కానీ ఎరువులు లేక వ్యవసాయ పనులు నిలిచిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఇటు డీలర్లు తమ వద్ద ఎరువుల కొరత కారణంగా రైతులకు సరఫరా చేయలేకపోతున్నామని



పేర్కొన్నడంతో పాటు కంపెనీలు ఎరువులు సరఫరా చేయడంలో ఆలస్యం చేస్తుండటం, లింకులు పెట్టి ఎరువులు నియంత్రితంగా పంపిణీ చేయడం వల్ల డీలర్లు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రైతులు ఏ మందు కావాలన్నా మా వద్ద లేదు అని చెప్పాల్సిన దుస్థితి ప్రస్తుతం నెలకొంది. దీని వల్ల రైతులు డీలర్లు రెండూ సతమతం అవుతున్నారని పేర్కొన్నారు. ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు భారీగా పెరగడం వల్ల వారు నష్టాలు చవిచూస్తున్నారని తెలిపారు. పెరిగిన ఇంధన ధరలు, లేబర్ ఛార్జీలు, వేర్‌హౌస్ నుంచి మండల కేంద్రాలకు ఎరువులు తీసుకెళ్లే వ్యయ భారం అన్నీ కలిసి డీలర్లపై ఒత్తిడి పెంచుతున్నారని,ఈ ప్రభావం రైతుల పైన పడుతున్నదని పేర్కొన్నారు. ఇట్టి సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రభుత్వాలు నేరుగా జోక్యం చేసుకొని నేరుగా ఆన్లైన్ ద్వారా ఎరువులు రైతులకు సరఫరా చేసే విధానం అమలు చేయాలి. పేర్కొని, డీలర్లు నేరుగా కంపెనీ నుంచి ఎరువులను కొనుగోలు చేయగల సౌకర్యాన్ని కల్పించాలని రైతులకు ఎలాంటి అదనపు ఖర్చులు లేకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు అందించాలని, ఎరువుల పంపిణీలో లింకుల వ్యవస్థను పూర్తిగా తొలగించి, నేరుగా సరఫరా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులను కంపెనీలే భరించేలా చూడాలని ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నా రరైతుల అవసరాలకు ప్రాధాన్యతనిచ్చే విధంగా వ్యవసాయ శాఖ, జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని,డీలర్ల నష్టాలను కూడా ప్రభుత్వమే భరించాలని పేర్కొన్నారు .అప్పుడే రైతులకు ఉపశమనం లభిస్తుందని పేర్కొని రైతుల మద్దతుతో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే ఎరువుల లాంటి ప్రాథమిక అవసరాల్లో కల్పించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# కార్మికులతో కలిసి సమ్మె నోటీస్‌లు అందజేసిన సిఐటియూ

**తల్లాడ, జూలై 05, (ప్రభాతవార్త**



కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల స్వతంత్ర ఫెడరేషన్, అసోసియేషన్ల జాయింట్ ప్లాట్‌ఫారం ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపు మేరకు ఈ నెల 9వ దేశ వ్యాప్త సమ్మెలో గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొనుటకు శుక్రవారం మండల కేంద్రమైన తల్లాడలో సిఐటియు నాయకులు గ్రామ పంచాయితీ సిబ్బంది, కార్మికులతో కలిసి ఎంపిడిఓ సురేష్‌బాబు, ఈఓ కృష్ణారావులకు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగసాని శ్రీహరి, బానోత్ శంకర్, బానోత్ నరేష్, కంటే వెంకటేశ్వర్లు, గుండ్ల రామకృష్ణ, పగిడిపల్లి రామకృష్ణ, ప్రసన్నకుమార్, వెంకటేశ్వర్లు, రోబో, మహంకాళి కృష్ణ, మహంకాళి ధనమ్మ, సునీత, సుజాత, జ్యోతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల9న వైరా మండల సిపిఐ మహాసభ

**- అయిలూరి శ్రీనివాసరెడ్డి స్థూప ఆవిష్కరణ**

**- హాజరుకానున్న సిపిఐ నేతలు**

**వైరా,జులై05,(ప్రభాతవార్త:**

వైరా మండల సిపిఐ 17వ మహాసభ ఈ నెల9న వైరాలో కమ్మవారి కళ్యాణ మండపం సమీపంలో జరగనుంది. ఆదేరోజు కామ్రేడ్ అయిలూరి శ్రీనివాసరెడ్డి నూతన స్థూపాన్ని సిపిఐ నేతలు ఆవిష్కరించునున్నారని సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యలదండి బాబు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



యర్రా బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్‌తో పాటు పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు. ఈ మండల మహాసభను విజయవంతం చేయాలని గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గారపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**కారేపల్లి: జూలై 5 (ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గెట్ కారేపల్లి గ్రామానికి చెందిన పాత్రికేయులు తేళ్ల శ్రీనివాస్, హోంగార్డు నాగేశ్వరావు(టి.వి) లను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ శనివారం పరామర్శించారు. ఇటీవల వారి తండ్రి తేళ్ల వెంకటేశ్వర్లు మరణించడంతో, కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అంతకుముందు మండల సీనియర్ నాయకులు తోటకూరి పిచ్చయ్య నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి



శ్రీనివాసరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, నాయకులు భూక్యా రాంకిషోర్,చెరుకూరి వెంకటయ్య, సాయాన్ని తిరుపతయ్య, జర్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పై సమీక్ష

**- మంజూరైన ఇల్లు ప్రారంభించాలి**

**- మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో, ఎంపిఓ**

**కారేపల్లి జూలై 5 (ప్రభాతవార్త :**

ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అవగాహన కల్పించాలని మండల ప్రత్యేక అధికారి నవీన్ బాబు ఎంపీడీవో జి సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఎవరైనా ఇంకా ముగ్గులు పోసుకొని వారి ఉంటే తక్షణమే పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో నిబంధనలు కనుగొనంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో మంజూరైన ఇళ్లతోపాటు ఐటీడీఏ ద్వారా 390 ఇందిర మహిళలకు ప్రతిపాదనలను పంపాలని ఇందిరమ్మ కమిటీలను ఆదేశించారు. ఇవి కేవలం ఏజెన్సీ పంచాయతీల్లో నిరుపేద గిరిజన కుటుంబాలకు వర్తించేలా చూడాలన్నారు అదేవిధంగా మరో 250 లకు సంబంధించి ప్రతిపాదనలను ఇవ్వాలన్నారు. ఈ ఇళ్ల ప్రతిపాదనలు జనరల్ కేటగిరి ద్వారా ఎవరినైనా ప్రతిపాదించవచ్చని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామపంచాయతీలను సైడ్ డ్రైన్లు పూడికతీత తోపాటు పారిశుద్ధ్య విషయంలో కార్యదర్శులు నిర్లక్ష్యం వహించద్దని హెచ్చరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీలలో డ్రై డేస్ సందర్భంగా బ్లీచింగ్ పౌడర్ చల్లడం పిచ్చి మొక్కలు తొలగించటం చూడాలని కార్యదర్శులు ఆదేశించారుఈ సమావేశంలో ఏపిఎం పి వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి నారుమడులను ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలి

**- కామేపల్లి ఏవో బి.తారా దేవి**

**కామేపల్లి,జూలై 5 (ప్రభాతవార్త :**



కామేపల్లి మండలం కొండాయిగూడెం రెవెన్యూ పరిధిలో మిర్చి నారుమడు లను మండల వ్యవసాయ అధి కారి బి.తారా దేవి శనివారం పరిశీలించారు.ఈ సందర్భం గా రైతులకు నారుమడు ల పెంపకంపై పలు



సలహాలు, సూచనలు చేశారు.మిర్చి నా రుమడులను ఎత్తయిన ప్రదే శంలో ఏర్పాటు చేయాలని కోరారు.అదే విధంగా విత్తనా లు విత్తిన 6 నుండి 9 రోజుల కు కాపర్ ఆక్సి క్లోరైడ్ ను 3 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రై తులు భూక్యా హేమ్లా,భూక్యా బుజ్జి,బాలకృష్ణ,సక్రాం తదిత రులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారుల కోసం కార్మిక వర్గాన్ని బలి చేస్తున్న కేంద్రం...

**- సమ్మె పోస్టర్స్ ఆవిష్కరణ**



***సత్తుపల్లి జులై 5 ప్రభాతవార్త :***

పెట్టుబడిదారుల కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని బలి చేస్తుందని, అందుకని కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం, రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయడం కోసం నూతన మార్కెట్ విధానాన్ని అమలు చేయడం కోసం తీవ్రమైన కృషి జరుపుతుందని వీటిని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఈనెల తొమ్మిదిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని దీని జయప్రదం కోసం కార్మిక వర్గం రైతాంగం సమ్మెలో పాల్గొనాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (పి ఎస్ సి డబ్ల్యు యు) కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ పిలుపునిచ్చారు. శనివారం సత్తుపల్లి సింగరేణిలో సమ్మె పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడున్నర శతాబ్దల లో కేంద్రంలో పాలకవర్గాలు కార్మిక హక్కులపై ఏదో ఒక స్థాయిలో నిరంతరం దాడి చేస్తూనే ఉన్నారని అధికార పార్టీలకు పూర్తి మెజార్టీ లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్న బూర్జో పార్టీల సహకారంతో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల అమలుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కట్ల ప్రసాదు, కనకయ్య, జి శ్రీను, వై సుందర్ రావు, కే ఆనందరావు, బి వెంకటేశ్వర్లు, కే శ్రీను, ఎస్.కె అప్రోచ్, ఈ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి మోహన్‌రంగ జన్మదిన వేడుకలు

***కల్లూరు, జులై 05, ప్రభాతవార్త:***

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో మోహన్ రంగ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో వంగవీటి మోహన్‌రంగా జీవిత చరిత్రను వివరిస్తూ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుర్రి లక్ష్మణరావు, బుర్రి ఫణి, శ్రీహరి, వంశీ, కోటి, పెద్దబోయిన నరసింహారావు, పెద్దబోయిన వెంకి, కిష్టంశెట్టి నరసింహారావు, బుర్రి వెంకట రామయ్య, సాయిని రవి, మాడిశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపిటిసి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిలో శిక్షణ

***కల్లూరు, జులై 05, ప్రభాతవార్త:***

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామపంచాయితీలలో పనిచేస్తున్న ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, వన సేవకులు, వాచర్లకు, పంచాయితీ సిబ్బందికి, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపిఓ హేమమాలిని, ఏపిఓ, ఎంపిఓ రంజిత్ కుమార్, ఈజీఎస్ జేఈ పుల్లారావు, ఉపాధి సిబ్బంది, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల ప్రాణాలంటే అంత అలుసా

**- బేకరీలో బ్రేడ్‌పై బూజు**

**- అవాక్కైనా వినియోగదారుడు**


**- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆ బేకరీ నిర్వాహకులు**

**- ఫుడ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ ఎక్కడా**

**- అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమా**

***ఇల్లందుటౌన్, జులై 05, ప్రభాతవార్త:***

ప్రస్తుత సమాజంలో బేకరీకి వెళ్లి ఏమైనా తినుబండారాలను కొనుక్కోవాలంటే ప్రజలు జంకుతున్న పరిస్థితి నెలకొంది. ఒకవేళ తినుబండారాలను కొనుగోలు చేస్తే అందులో నాణ్యత ఉందా.. కాలం చెల్లిన పదార్ధాలా.. బూజు పట్టినవా అని ఆలోచించాల్సి వస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఫుడ్ ఇన్స్పెక్టర్లు తనిఖీలు నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారే తప్ప అది ఆచరణలో మాత్రం అది సాధ్యం కావడం లేదనేది వాస్తవం. ఇల్లందు కూరగాయల మార్కెట్ సమీపంలోని యూనియన్ బ్యాంక్ వద్ద గల ఓ బేకరీలో పాడైపోయిన, బూజు పట్టిన బ్రెడ్ బన్ లను అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నిబంధనలు పాటించకుండా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా పుట్టగొడుగుల్లా బేకరీలు వెలుస్తున్నాయి. ముఖ్యంగా బేకరీ ఏర్పాటు చేయాలంటే పలు విభాగాల అధికారుల అనుమతులు తప్పనిసరి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా బేకరీలను ఏర్పాటు చేస్తూ ప్రజల ప్రాణాలతో వివాహకులు చెలగాటమాడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గత రోజు రాత్రి ఓ వినియోగదారుడు ఆ బేకరీకి వెళ్లి ఒక బ్రేడ్ బన్ కొనుగోలు చేసాడు. ఇంటికి వెళ్లి తిందామని చూసి కొంత తినే సరికి బ్రేడ్ బన్ పై బూజు పట్టి ఉండడాన్ని చూసి అవ్వకపోవడం ఆయన వంతైంది. ఆ బేకరీ కి వెళ్లి బ్రేడ్ బన్ ను చూపించి ఏమిటని ప్రశ్నించగా సైలెంట్ గా ఉన్నట్లు సదరు వినియోగదారుడు పేర్కొన్నాడు. ఇలా ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న బేకరీలలో నాణ్యత ప్రమాణాలు పాటించపోవడం వల్లనే బూజు పట్టిన తినుబండారాలను విక్రయించడం జరుగుతుందని తెలుస్తుంది. ఒకవేళ సదరు వినియోగదారుడు బూజు పట్టి ఉన్న ఆ బ్రేడ్ బన్ ను తిని ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇంతలా బేకరీలలో కాలం చెల్లిన తినుబండారాలను విక్రయిస్తున్నప్పటికీ ఫుడ్ సేఫ్టీ అధికారులు మాత్రం ఇల్లందువైపు కన్నెత్తి చూడకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కాలం చెల్లిన, బూజు పట్టిన తినుబండారాలను విక్రయిస్తున్న బేకరీలు, మిగిలిన బేకరీలపై తనిఖీలు నిర్వహించి నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.







## బిజెపి కొత్త అధ్యక్షుడు సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయం...

**- ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్, నంబూరి**

***సత్తుపల్లి జూలై 5 ప్రభాతవార్త :***



తెలంగాణ రాష్ట్రంలో నూతన భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గా నియమితులైన రామచంద్రరావుని ఖమ్మం పార్లమెంటు కన్వీనర్, నంబూరు రామలింగేశ్వరరావు హైదరాబాదులోని శనివారం కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. విద్యావంతుడు సీనియర్ అడ్వకేట్ విద్యాభ్యాసం నుంచి ఆర్ఎస్ఎస్ భావజాలంతో పెరిగి బిజెపి పార్టీలో కిందిస్థాయి నుంచి ఎదిగి నేడు రాష్ట్ర అధ్యక్షుడి పదవి సాధించిన రామచంద్ర రావు కి సత్తుపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ తరఫున సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. దేశం మొత్తం మోడీ పాలనలో సంక్షేమ పథకాల అమలులో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీకి ఓటు వేయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్ర రావు హయాంలో రాష్ట్రంలో బిజెపి అధికారం చేపట్టటం ఖాయమని నంబూరు జోస్యం చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గ వేంసూరు మండలం వెంకటాపురం అల్లుడైనటువంటి రామచంద్ర రావు కి సత్తుపల్లి నియోజకవర్గంలోతో సత్తుపల్లి ప్రజలతో అభినవభావ సంబంధం ఉందని నంబూరు రామలింగేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్ వేంసూరు మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## బికేఎంయు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండు

***సత్తుపల్లి జూలై 5 ప్రభాతవార్త :***



సిపిఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండు ఆదినారాయణ ఏకగ్రీవ ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం జిల్లా మహాసభ కొణిజర్లలో జరిగిన సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గం నుండి దండు ఆదినారాయణను జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నుకున్నారు, సత్తుపల్లి నియోజకవర్గంలో అనేక పోరాటాల నాయకత్వం వహించి ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఉపాధి హామీ కూలీల సమస్యలపై అనేక ఆందోళన నిర్వహించారు. చెరుకుపల్లి యాతాలకుంట లో పూడు భూములు ఇళ్ల స్థలాలు సాధించారు, అదేవిధంగా వేంసూరు ఎర్రగుంటపాడు గ్రామాల్లో ఇళ్ల స్థలాల పోరాటం నిర్వహించి పేదలకు ఇల్లు సాధించి పెట్టారు, సత్తుపల్లి పట్నంలో ఇళ్ల స్థలాల పోరాటం నిర్వహించి పేదలకు గుడిసెలు వేసి పట్టాలు సాధించి పెట్టారు, తన పోరాట పటిమను గుర్తించిన జిల్లా నాయకత్వం వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మహాసభలో ఏకగ్రీవంగా దండును ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్కే రంజాన్ బి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పాలకుర్తి వీరయ్య రామలక్ష్మి కిన్నెర మారయ్య దారబోయిన రాజు మరియు నాగరాజు లను ఎన్నుకున్నట్లు దండు ఆదినారాయణ పత్రికలకు విడుదల చేశారు.

## ఘనంగా దేవాలయాల నూతన పాలక మండల కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం

నేలకొండపల్లి, జూలై 5 ప్రభాతవార్త:





నేలకొండపల్లి లోని శ్రీ పార్వతి సమేత ఉత్తరేశ్వరస్వామి దేవాలయం శ్రీ రాజగోపాలస్వామి దేవాలయం పాలక ధర్మకర్తల మండలి కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఆయా దేవాలయాల నందు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ పార్వతీ సమేత ఉత్తరేశ్వర స్వామి దేవాలయం పాలక ధర్మకర్తల మండలి చైర్మన్ గా మార్తి చంద్రమోళి, సభ్యులుగా సామాల కోటేశ్వరరావు, చిట్టెంశెట్టి వెంకటేశ్వర్లు, కొమ్మనబోయిన సీతారాములు, రాజపుత్ర సీతారాంసింగ్ , పగిడికత్తుల సుజాత, లింగం శీను ప్రమాణం స్వీకారం చేశారు. అలాగే, శ్రీ రాజగోపాలస్వామి దేవాలయ పాలక ధర్మకర్తల మండలి చైర్మన్ గా మన్నె వెంకట రవి, పాలక సభ్యులు గా కైలాస గోపి, మేకపోతుల సురేష్ ,పగిడికత్తుల సాలయ్య, గుండెపోగు శీను, చట్టు శీను, మల్లారపు మణెమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ దేవాలయాల నూతన పాలక ధర్మకర్తల పాలక మండలి కమిటీలను దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఈవో కె.శ్రీకాంత్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం, ఆయా దేవాలయాల నూతన పాలక ధర్మకర్తల మండలి కమిటీ చైర్మన్ లను, సభ్యులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన దేవాలయాల పాలక ధర్మకర్తల మండలి వారు ప్రజల సహకారంతో దేవాలయాల అభివృద్ధి కి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా దేవాలయాల ఆర్చకులు శివయ్య, ఎం.రామానుజాచార్యులు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్ ,గుండా బ్రహ్మం, కడియాల నరేష్, మోర మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన ధర్నా

నేలకొండపల్లి జూలై 5 ప్రభాతవార్త ;



విద్యార్థులకు చెల్లించాల్సిన పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ కళాశాలల, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీ గా ఉన్న లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నేలకొండపల్లి లోని ప్రభుత్వం జూనియర్ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నినాదాలు చేస్తూ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ , నాయకులు అరవింద్, మహేష్, భువనేశ్వర్, నవీన్ ,త్రివేణి, మహేశ్వరి, రజిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించాలి

### - నేలకొండపల్లి పి.హెచ్.సి డాక్టర్ ఎండి సన వెల్లడి

నేలకొండపల్లి జూలై 5 ప్రభాతవార్త :





ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించాలని నేలకొండపల్లి పి.హెచ్. సి డాక్టర్ ఎండి సన వెల్లడించారు. వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె చెప్పారు. నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్ .శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల, చెరువుమాదారం ఎస్సీ బాలుర వసతి గృహం నందు ముందస్తు చర్యలో భాగంగా శనివారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి చిన్నచిన్న రుగ్మతలు ఉన్నవారికి ఉచితంగా వైద్యులు మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాల కళాశాల విద్యార్థులకు డాక్టర్ సన వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. విద్యార్థినుల కు ఆరోగ్యపరమైన సూచనలు ఆమె చేసారు. అలాగే , చెరువుమాదారం ఎస్సీ బాలుర వసతి గృహం నందు డాక్టర్ బి. గౌతమ్ వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులు తీసుకోవాల్సిన ఆరోగ్యపరమైన జాగ్రత్తలను ఆయన వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గంగిశెట్టి శ్రీలత, చెరువుమాదారం ఎస్సీ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, పి హెచ్. సి హెచ్.ఈ.ఓ లు ఎస్. చంద్రశేఖరరావు, బి.వీరన్న, స్టాఫ్ నర్స్ దివ్య, సిస్టర్స్ తాళ్లూరి రోహిణి, వై రాణి, పి.భవాని, ఆశా కార్యకర్తలు కళావతి, ప్రభావతి, జ్యోతి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటుకు రూ.35 వేలు వితరణగా అందజేసిన గ్రామస్తులు

నేలకొండపల్లి జూలై 5 ప్రభాతవార్త :



కోనాయిగూడెం గ్రామం నందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి శాంతి భద్రతలను పరిరక్షించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, చింతమల్ల రమేష్ ,తురక సతీష్ , కన్నారెడ్డి, జంగం లక్ష్మీనారాయణ, కొమ్మినేని విజయబాబు, తుగుళ్ల భాస్కర్ తదితరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ.35 వేలు నేలకొండపల్లి ఎస్సై పి. సంతోష్ కు అందజేసి తమ వితరణ చాటుకున్నారు.

## రైతులు అపరాలు విరివిగా సాగుచేయాలి

### - ఏడీఏ సరిత, ఏవో వాణి

కూసుమంచి, జులై 5 (ప్రభాతవార్త) :






రైతులు అపరాలైన కందులు, మినుములు, చిరుధాన్యాలు విరివిగా సాగుచేయాలని ఏడీఏ సరిత, ఏవో వాణి రైతులకు సూచించారు. శనివారం కూసుమంచి రైతువేదికలో జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ పథకంలో భాగంగా కందులు, మినుముల, చిరు సంచుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కందిలో ఎల్ఆర్జీ52 రకాన్ని, మినుము వీబీఎన్ 8 రకాన్ని పంపిణీ చేశామని, ఈ విత్తనాలను తీసుకున్న రైతులు అదే పంటలో వేరే రకంతో కంట్రోల్ ప్లాట్ ను వేసుకొని తద్వారా రెండింటి మధ్య దిగుబడిలో వ్యత్యాసాన్ని, చీడపీడల ఉధృతిని గమనించాలని సూచించారు. జాతీయ ఆహార భద్రత పథకం కింద వరిలో బీపీటీ 5204 రకాన్ని సబ్సిడీతో రైతులకు అందజేశారు. అనంతరం రైతులకు అపరాల సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు వాణి, రాధ, సీతారాంరెడ్డి, ఉమానగేష్, టెక్నికల్ ఏవో అరుణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కూసుమంచి, నేలకొండపల్లి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దండా సత్యనారాయణ రాజీనామా

నేలకొండపల్లి జూలై 5 ప్రభాతవార్త :



రాజేశ్వరపురం గ్రామం చెందిన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, ఐ. ఎన్ .టి.యు.సి జిల్లా ఉపాధ్యక్షుడు దండా సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కు పంపినట్లు శనివారం ఆయన ఒక పట్టణంలో తెలిపారు. ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తున్న తనలాంటి వారిని గుర్తించడం లేదని ఆయన ఆవేదన చెందారు. ఇటీవల ఇతర పార్టీ నుండి కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు గ్రూపు రాజకీయాలు చేస్తూ పెత్తనాలను చేలాయిస్తున్నారని ఆయన చెప్పారు. అటువంటి వారికి జిల్లా నాయకత్వం గుర్తింపు ఇవ్వడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేసారు. పార్టీలో జరుగుతున్న పరిణామాల పట్ల తీవ్ర మనస్తాపం చెందిన తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. త్వరలో తన భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రకటిస్తానని ఆయన తెలిపారు.

## సమ్మెను విజయవంతం చేయండి : రాజయ్య

రుద్రంపూర్, జూలై 5 – ప్రభాతవార్త:



ఈనెల తొమ్మిదో తారీఖు జరగబోయే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పివికే 5, నందు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు గడప రాజయ్య గారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో నేమిళ్ల వెంకటేశ్వర్లు దొంతర బోయిన శ్రీనివాసరావు మరియు ఏఐటీయూసీ సిఐటియు ఐ ఎన్ టి యు సి నాయకులు పాల్గొన్నారు.

# నేడు తొలి ఏకాదశి పర్వదినం

ఖమ్మంకల్చరల్, ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లాజిల్లా వ్యాప్తంగా ఆదివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోనున్నారు. ఆషాఢమాసంలో పౌర్ణమి ముందు వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు. మోక్షాన్ని ప్రసాదించే ఏకాదశని పేర్కొంటారు. హిందూ సాంప్రదాయంలో పరమ పవిత్ర న తిథి. శ్రీ మహావిష్ణువు పాలసముద్రంలో శేషతల్పంపై శయనించే రోజు కాబట్టి ఈ రోజును శయన ఏకాదశి అని పురాణాలు చెబుతున్నాయి. ఖగోళపరంగా చూస్తే ఈ రోజు దాకా ఉత్తర దిశగా వాలి కనిపించే సూర్యుడు ఒకింత దక్షి ణ దిశగా వాలినట్లు కనిపిస్తాడు. సూర్యుడు అంటే ప్రత్యక్ష నారా యణుడు, అందువల్ల కూడా మన పూర్వులు ఈ రోజును శయనైకాదశిగా వ్యవహరించి ఉండొచ్చని ఎండితుల అభిప్రాయం. సంవత్సంలో వచ్చే 24 ఏకాదశుల్లో మొదటిది అత్యంత శ్రేష్టమైనది. పురాణ గాథల ప్రకారం యమబటులు తమ దుందుభుల కోసం చర్మం కావాలని కోరారు చాతుర్మాస్య, గోపవ్రతాలు ఆచరించని వారి భార్యల నుంచి అది తెమ్మని ఆయన తన దూతల్ని మరో రకంగా చూస్తే పంపించాడట. నారదుడి ద్వారా విషయం తెలుసుకున్న శ్రీకృష్ణుడు ద్వారక లోని స్త్రీలందరితోనూ ఆ వ్రతం చేయించాడని ప్రతీతి. గంగ వంటి తీర్థం, తల్లి వంటి గురువు, విష్ణువు వంటి దైవం. నిం




హారం వంటి తపం, కీర్తి వంటి ధనం, జ్ఞానం వంటి లాభం, ధర్మం వంటి తండ్రి, వివేకం వంటి బంధువు, ఏకాదశి వంటి వ్రతం లేవని భవిష్య, స్కంద పురాణాలు తెలియజేస్తున్నాయి. తొలి ఏకాదశి వచ్చిందంటే ఇక వరుసగా పండుగలు వస్తాయన్న మాటే. అప్పటికి రెండు నెలలుగా ఎలాంటి పండుగ లేక బోసిపోయిన ఇళ్ళకి కొత్త కళ వస్తుంది. ఈ ఏకాదశి ప్రారంభంతో వెంటనే గురుపూర్ణిమ వస్తుంది. ఆషాడం వెళ్ళగానే శ్రావణమాసం నోములు, వ్రతాలు తరువాత వినాయకచవితి, ఆపై దసరా,దీపావళి, సంక్రాంతి. శివరాత్రి పండుగలు వరుసగా వస్తాయి. ఈ రోజున ఏకాదశి వ్రతం చేసి విష్ణువును పూజించడంఆచారంగా పాటిస్తారు. భక్తులు చాలా ప్రాంతాల్లో తొలి ఏకాదశి నాడు గోపద్మ వ్రతం చేస్తారు. అంటే గోవును పవిత్రంగా పూజిస్తారు. ఈ నాలుగు నెలలు వర్షాకాలం కాబట్టి పశువుల కొట్టాలను శుభ్రంచేసి వాటికి ఎలాంటి అనారోగ్యం రాకుండా కాపాడుకునే ప్రయత్నం ఇది. అలాగే ఈ నెల బహుళ పీలో వచ్చే ఏకాదశిని పావనాశిని ఏకాదశి అంటారు. ఆ రోజు విష్ణువును పూజించి ఏకాదశి వ్రతం చ స్తే జన్మజన్మల పాపాలు నశిస్తాయని నమ్మకం, జొన్న పేలాలు బెల్లం కలిపి దంచి సత్తుపిండిని ఆర గిస్తారు. తొలి ఏకాదశి పర్వదినాన నగరంలోని రంగనాయక గుట్టలోని శ్రీలక్ష్మీ రంగనాథ స్వామి దేవస్థానంలో అభిషేకాలు, సుదర్శనయాగం, శాస్త్ర దీపాలంకరణ సేవలు. అదేవిధంగా కాల్వొడ్డులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో లక్ష మల్లెలతో అర్చన, సత్యనారాయణ స్వామికి అభిషేకాలు నిర్వహిస్తారు. వెంకటేశ్వరస్వామి దేవాలయం, లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాలలో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.




## జంతువుల నుండి సంక్రమించే వ్యాధులపై విద్యార్థులు అవగా హన అలవర్చుకోవాలి

### కామేపల్లి మండల పశు వైద్యా ధికారి డాక్టర్ జి.నాగులు

కామేపల్లి,జూలై 4 ప్రభాతవార్త:


జంతువుల నుండి మనుషుల కు సంక్రమించే వ్యాధులపై విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ సంపూర్ణ అవగాహన అలవర్చుకోవాలని కామేపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు కోరారు. వరల్డ్ జునోసిస్ డేను పుర స్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు అవగాహ న కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా డాక్టర్ నాగులు మాట్లాడుతూ 60 నుండి 90 శాతం మనకు జంతువుల నుండే వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. రెబిస్,బ్రు సెల్లోసిస్, అంత్రాక్స్, నిప వైరస్,బర్డ్ ఫ్లూ, మెదడు వాపు వంటి వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. ఆ వ్యాధుల నివారణ చర్య లను వివరించారు. అదేవిధంగా తీసుకోవాల్సి న జాగ్రత్త లను కూడా వివరించి చైతన్యపరిచారు. పరిశుభ్రత ను పాటించి ఆరోగ్యంగా ఉండి ఆనందంగా జీవించాలని కోరారు.రైతులు పశు వైద్య సేవలను వినియోగించుకో వాలని కోరారు. పశువులకు క్రమం తప్పకుండా టీకాలు ఇప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, అధ్యాపకులు, విద్యార్థులు, పశువైద్య సిబ్బంది కార్తీక్ పాల్గొన్నారు.

# సీతక్క పై వచ్చిన ప్రకటనలో పార్టీకి సంబంధం లేదు

### పోలీసులకు మావోయిస్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ లేఖ

చర్ల,జులై 5, (ప్రభాతవార్త )

మంత్రి సీతక్క పై జూన్ 26న మావోయిస్టు పార్టీతో వచ్చిన లేఖలో తమకు ఎటువంటి సంబంధం లేదని మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ శనివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. అదే విధంగా జూన్ 1 న పత్రికలలో సోషల్ మీడియా,టివి చానల్లలో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి దామోదర్ లొంగిపోతున్నట్లు విస్తృత ప్రచారం. మీడియా చేసిన ఈ ప్రకటనలలో ఎలాంటి వాస్తవం లేదని పోలీసులే కావాలని ఉద్దేశ పూర్వకంగా ఈ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. గతంలో కూడా దామోదర్ ఎన్ కౌంటర్లో చనిపోయినట్లు లేదా లొంగిపోతున్నట్లు అనేక సార్లు ప్రచారం చేశారు. విప్లవాన్ని గందరగోళ పరచడానికి మానసిక యుద్ధంలో భాగంగానే ఈ దుష్ప్రచారం కొనసాగుతోంది.అదే విధంగా కేంద్ర (బిజెపి) ప్రభుత్వం మావోయిస్టు పార్టీ పై కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నది. ఎన్ కౌంటర్లు ఆపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నది. మావోయిస్టు పార్టీని సమస్య సామాజిక రాజకీయ అణిచివేతల


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

జగన్
అధికార ప్రతినిధి

ద్వారా నిర్మూలించడం సరైనది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి ప్రజలందరికీ తెలిసిందే. ఇది ఇలా ఉంటే తెలంగాణలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు లేకపోయినప్పటికీ పోలీసులు మాత్రం మావోయిస్టు పార్టీకి ప్రజలు ఎలాంటి సహకారాన్ని అందించకూడదని, సహకరించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని. మావోయిస్టు పార్టీ వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ములుగు భద్రాద్రి కొత్తగూడెం ఆసిఫాబాద్ జిల్లాలలో అమాయక ఆదివాసి ప్రజలను పోలీస్ స్టేషన్లకు పిలిచి బెదిరింపులకు గురి చేస్తున్నారు.ఇది తెలంగాణ ప్రజలు గమనించాలని తెలియజేస్తున్నామని జగన్ పేరిట పత్రికలకు విడుదలైన లేఖలో పేర్కొన్నారు.

## నేషనల్ పార్క్‌లో ఎన్ కౌంటర్

### మావోయిస్టు మృతి

చర్ల,జులై 5,(ప్రభాతవార్త)

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా నేషనల్ అటవి ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టు ఒకరు మృతిచెందారు.పార్క్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం మేరకు బీజాపూర్ జిల్లాకు చెందిన డిఆర్జీ ఎస్టీఎఫ్ బలగాలకు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి.శనివారం ఉదయం మావోయిస్టు స్థావరంపై కాల్పులు జరిపారు.ఈ కాల్పుల్లో మావోయిస్టు మృతిచెందాడు.మరికొంత మంది గాయపడే అవకాశాలు ఉన్నాయని సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని బీజాపూర్ జిల్లా ఎస్పీ తెలిపారు..

## ఎమ్మార్పీ ధరలకు అనుగుణంగా విక్రయించాలి

### ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా అధికారి

కారేపల్లి జూలై 5 ప్రభాతవార్త



డీలర్లు ఎమ్మార్పీ ధర లకనుగుణంగా విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడంతో పాటు శనివారం పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసే విత్తనాలు ఎరువులకు సంబంధించి తప్పనిసరిగా రశీదులు పొందాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధికంగా విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. పత్తి పంటను జూన్ చివరి మాసం వరకు వేశారన్నారు. జిల్లాలో పత్తి విస్తీర్ణం సుమారు 2.50 లక్షల ఎకరాలు సాగు చేశారని తెలిపారు. మిర్చి తగ్గించి పత్తి సాగు పెరిగిందన్నారు. ఎరువులు అవసరాలకు మించి అందుబాటులో ఉంచాలని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత నాల్గు ఏండ్ల ఎరువుల అవసరాలను బేరీజు వేసి ఎరువులను నిల్వ ఉంచటం జరిగిందన్నారు. రైల్వే లేక్ పాయింట్ ఖమ్మం నుండి పందిళ్లపల్లికి మార్చటం వలన మార్చి, ఏప్రిల్ మాసంలో యూరియాకు కొంత ఇబ్బంది వచ్చినా దానిని అధికమించామన్నారు. జూలై అవసరాలకు సరిపడ యూరియా అందుబాటు ఉందని, ఆగష్టు మాసం అవసరాలకు తగిన ఎరువులను దిగుమతి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సీజన్ మొత్తానికి సరిపడ ఎరువులను ఒకేసారి తీసుకోకుండా ప్రస్తుత అవసరాలకు సరిపడే మాత్రమే తీసుకోవాలని సూచించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని రైతులకు సూచించారు. నానో యూరియా, డీఏపీతో ఎరువు వృధాకాకుండా మొక్కలకు సరిపడ అందుతుందన్నారు. దీంతో రైతుకు పెట్టుబడి తగ్గటంతో పాటు పంటకు మంచిదన్నారు. ఎరువులను ఎంఆర్పీ ధరలకు మించి అమ్మినా, బ్లాక్ చేసిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డీఏవో వెంట ఏవో బీ.అశోక్‌కుమార్, ఏఈవో బీ.నరేష్,సొసైటీ డైరెక్టర్ కొత్తూరి రామారావు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ చంద్రరావును ఘనంగా సత్కరించిన బట్టు నాగేశ్వరరావు

కామేపల్లి, జూలై 5 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అ ధ్యక్షులుగా రామచంద్రరావు శనివారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ హైదరాబాద్ అడ్వైజరీ కమిటీ సభ్యులు,గిరిజన మోర్చా రా ష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ భట్టు నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. పుష్పగు చ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భ ట్టు నాగేశ్వరరావు మాట్లాడు తూ రానున్న సార్వత్రిక ఎన్ని కలలో తెలంగాణలో అత్యధిక సీట్లు గెలుపొంది ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాని బలప రిచే విధంగా బిజెపి రాష్ట్ర సీని యర్ నాయకులు,కార్యకర్తలు, బిజెపి కుటుంబ సభ్యులంద రూ కలిసిమెలిసి పనిచేసి తె లంగాణ గడ్డపై బిజెపి జెండా రెపరెపలాడేలా మార్గదర్శకం చూపాలని,యువతకు పెద్దపీ ట వేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో వివిధ ప్రముఖులు మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెం ట్ సభ్యులు ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్య లు,మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మె ల్యే సుదర్శన్ రెడ్డి,గిరిజన మో ర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్,మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మురళీధర్ గౌడ్, రాష్ట్ర సీనియర్ నాయకులు విక్రమ్ రెడ్డి,గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్, సురేందర్,గిరిజన మోర్చా రా ష్ట్ర కమిటీ సభ్యులందరి తో కలిసి రామచంద్రరావు ని ఘనంగా సన్మానించారు.